


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 18 ఏప్రిల్ 2025 15 పేజీలు


# ప్రాంతీయ ఆసుపత్రిలో పడిపోతున్న డెలివరీల గ్రాఫ్






- ప్రవేట్ ఆసుపత్రులకు రిఫర్లు చేస్తున్నారని ఆరోపణలు
- ఒకప్పుడు 150- 200 గర్భిణీల డెలివరీలు
- గత కొద్ది నెలల్లో 100 దాటని డెలివరీలు
- ఆసుపత్రిపై జిల్లా అధికారుల పట్టింపు కరువు

2లో

సూర్య, వేములవాడ

వేములవాడ ప్రాంతీయ దవాఖానాలో కొన్ని నెలలుగా డెలివరీలు సంఖ్య తగ్గుముఖం పడుతున్నా యనే వాదనలు వినిపిస్తున్నాయి.ఒకప్పుడు గర్భిణిలు డెలివరీ కోసం ప్రాంతీయ దవాఖాన వైపు చూసేవారు. డెలివరీ చేయించుకోవడానికి ఇతర జిల్లాల నుంచి కూడా వచ్చేవారు. అలాంటిది ఇప్పుడు ప్రాంతీయ దవాఖానలో డేలివరీల గ్రాఫ్ నెలనెలకు తగ్గుముఖం పట్టడంపై ప్రజలు ప్రాంతీ య ఆసుపత్రికి వెళ్ళడానికి యపడుతున్నారా? ఒక వేళ వెళితే వచ్చిన వారిని ఏదో ఒక కారణం చేత రిఫర్ చేస్తున్నారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆసుపత్రిలో ఒకప్పుడు 150 నుంచి 200 మధ్యలో జరిగేవి. ఆ సమయంలో ప్రైవేట్ ఆస్పత్రులు అన్ని డెలివరీలు లేక మూతబడే స్థాయికి వచ్చాయి.

# సిరిసిల్ల కాంగ్రెస్‌లో కలకలం

- అగ్గి రాజేష్ నామినేటెడ్ పోస్టుల వ్యవహారం
- కాంగ్రెస్‌తో సంబంధం లేని వారికి దేవాలయాల డైరెక్టర్ పోస్టులు
- గ్రూపులుగా విడిపోయిన నాయకులు
- పట్టణ అధ్యక్షుడు వ్యవహార శైలి పై అసంతృప్తి
- పట్టణ అధ్యక్షుడికి, మార్కెట్ కమిటీ చైర్మన్ భర్తకు తీవ్ర వాగ్వివాదం

సూర్య రాజన్న సిరిసిల్ల.

సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీలో కలకలం చెలరేగుతోంది. సుదీర్ఘకాలంగా ప్రతిపక్షానికే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అవకాశాలు దక్కుతాయనుకున్న కార్యకర్తల ఆశలు అడియాసలు అవుతున్నాయి. పట్టణం లోని రెండు దేవాలయాలకు వేసిన ఎండోమెంట్ డైరెక్టర్ నామినేటెడ్ పోస్టుల వ్యవహారం పార్టీలో అగ్గి రాజేసింది. అసలే గ్రూపు రాజకీయాలకు మారుపేరైన కాంగ్రెస్ పార్టీలో విభేదాలు నామినేటెడ్ పోస్టుల భర్తీతో మరింత బయటపడ్డాయి. గత కొంతకాలంగా ఊరిస్తూ వస్తున్న నామినేటెడ్ పోస్టులను బుధవారం ప్రకటించారు. అయితే (మిగతా 2లో)



## భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా

# భూ భారతి చట్టం

- పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం
- వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ కు భూమి పటం
- 30 రోజులలో భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




సూర్య కరీంనగర్ ప్రతినిధి

భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ పమేలా (మిగతా 2లో)

# ఘోర రోడ్డు ప్రమాదం..

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



- ఎదురెదురుగా ఢీకొన్న ఆర్టీసీ బస్సు, లారీ
- బస్సులోని 27 ప్రయాణికులకు తీవ్ర గాయాలు..

2లో



# ప్రాంతీయ ఆసుపత్రిలో పడిపోతున్న డెలివరీల గ్రాఫ్ ?

**సూర్య, వేములవాడ**

ఇదిలావుంటే గత సంవత్సరం జులై నెలలో జరిగిన ప్రభుత్వ సాధారణ బదిలీలలో భాగంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న మెడికల్ సూపరిండెంట్ ఇతర ఆసుపత్రికి బదిలీ అయ్యారు. అప్పుడున్న ఆర్ఎంఓ మెడికల్ సూపరిండెంట్ లేకపోవ దంతో, ఆసుపత్రిని నడిపించగా, అప్పటివరకు మూతపడే స్థాయిలో ఉన్న ప్రైవేటు ఆస్పత్రులన్నీ ఒకసారిగా పుంజుకోవడం ఆశ్చర్యం కు గురి చేసింది. కానీ, ప్రాంతీయ ఆసుపత్రిలో మాత్రం ఆగస్టు నెలలో కేవలం 39 డెలివరీలు జరిగాయని, ఆస్పత్రికి వస్తే ఏదో ఒక కారణం చేత రిఫర్ ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఉదయం తప్ప మధ్యాహ్నం, రాత్రి చేసిన డెలివరీలను చేతివేళ్లపై లెక్కించొచ్చని, మధ్యాహ్నం, రాత్రి సమయంలో వచ్చిన అత్యవసర డెలివరీలకు ఏదో కారణం చేత రిఫర్ చేస్తుతు న్నారని, ఇక అప్పటినుంచి ఇప్పటివరకు కనీసం ఒక్క నెలలో కూడా 100 డెలివరీలకు పైగా చేసిన నెల లేదని వినికిడి. అయితే, ఆసుపత్రిలో ఆర్ఎంఓగా పనిచేస్తున్న పిల్లల వైద్యుడికి బయట ప్రైవేట్ ప్రసూతి పిల్లల హాస్పిటల్ ఉండడంతో కొన్ని నెలల తరువాత సొంత హాస్పిటల్ కి కాకుండా ఇతర హాస్పటల్లకు కమిషన్ లకు కోసం పంపిస్తున్నారని ఆరోపణలు రావడంతో, ఆ డాక్టర్ ఆర్ఎంవో పోస్ట్ కి రాజీనామా చేయ డం గమనించదగ్గ విషయం. పేద ప్రజలకు ఉప యోగపడాల్సిన వంద పడకల ప్రాంతీయ దవా ఖాన ఇద్దరి డాక్టర్ల స్వలాభం కోసం మాత్రమే నడుస్తుందనే చర్చ నడుస్తోంది. అయినప్పటికీ జిల్లా వైద్యాధికారులు పట్టించుక ోకపోవడం గమనార్హం. ఇకనైనా జిల్లా వైద్య అధికారులు సమగ్ర విచారణ జరిపి డెలివరీలు తక్కువ అవడానికి గల కారణాలు తెలుసుకొని, బాధ్యు లపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# సిరిసిల్ల కాంగ్రెస్‌లో కలకలం

*(మొదటి పేజి తరువాయి)*

పోస్టులకు ఎంపిక చేసిన వారిపై కాంగ్రెస్ పార్టీలో తీవ్ర అసంతృప్తి చెలరేగుతోంది. ఎన్నడూ కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేని వారిని నామినేటెడ్ పోస్టులకు ఎంపిక చేశారనే చర్చ తీవ్రంగా కొనసాగుతోంది. నిజానికి నామినేటెడ్ పోస్టులను ముందు ప్రకటించి తర్వాత వారి చేత ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రముఖ పార్టీ నాయకుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించడం ఆనవాయితీ. కానీ సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీలో బుధవారం ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల విషయం ఆ పార్టీలో అగ్రనాయకులుగా కొనసాగుతున్న వారికి కూడా తెలియకుండా జరగడం విశేషం. పార్టీ మీటింగ్ ఉందని పట్టణ అధ్యక్షులు ఆహ్వానిస్తే సాయిబాబా దేవస్థానానికి వెళ్లిన మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కడ జరిగిన తంతు చూసి కంగుతిన్నారు. చైర్మన్ వెళ్లేసరికే నామినేటెడ్ పోస్టులు అందుకున్న సభ్యుల ప్రమాణ స్వీకారం కూడా జరగడం విశేషం. ఈ సంఘటనతో దిగ్భ్రాంతికి గురైన గురైన మార్కెట్ కమిటీ చైర్మన్, ఆమె భర్త నామినేటెడ్ పోస్టులు ఎవరి ఆమోదంతో ఇచ్చారని పట్టణ అధ్యక్షున్ని ప్రశ్నించడంతో ఇద్దరి మధ్య తీవ్రవాగ్వివాదం చోటుచేసుకుంది. తాను ఎవరికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని, పెద్ద నాయకుల ఆమోదంతోనే నామినేటెడ్ పోస్టులు ప్రకటించానాని పట్టణ అధ్యక్షుడు సమాధానం ఇవ్వడంతో రగడ మరింత పెద్దదయింది. మరోవైపు నామినేటెడ్ పోస్టులు దక్కించుకున్న వారు సైతం కాంగ్రెస్ పార్టీకి అసలు సంబంధమే లేనివారనే చర్చ పట్టణ కాంగ్రెస్లో బలంగా వినిపిస్తోంది. ఏనాడు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనని వారు దేవాలయ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేయడం చూసి పార్టీని నమ్ముకుని కష్టపడుతున్న కార్యకర్తలు ఆవేదనకు గురవుతున్నారు. అసలు ఇంత దొంగ చాటుగా, హడావుడిగా నామినేటెడ్ పోస్టు ప్రకటించి, మరుక్షణమే ప్రమాణ స్వీకారం చేయాల్సిన అవసరం ఏంటని పార్టీలోని నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారం అంతా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జికి తెలిసే జరిగిందా? లేదా పట్టణ అధ్యక్షుడే ఏకపక్షంగా వ్యవహరిస్తూ అంతా తన ఇష్టం అంటూ ముందుకు వెళ్తున్నాడా అనే కోణంలోనూ చర్చ జరుగుతోంది. గతంలో రేషన్ షాపుల కేటాయింపు వ్యవహారంలోనూ ఇలాగే జరిగిందని, నామినేటెడ్ పోస్టుల వ్యవహారంలోనూ పార్టీ కోసం కష్టపడ్డ వారిని కాదని తమకు ఇష్టం వచ్చిన వారిని నియమించుకుంటున్నారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, పీసీసీకి కూడా ఫిర్యాదులు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు సిరిసిల్ల పట్టణంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన దేవస్థానమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి కూడా కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని వ్యక్తులని డైరెక్టర్లుగా చైర్మన్లుగా నియమించేందుకు రంగం సిద్ధమైందని గుసగుసలు వినిపిస్తున్నాయి. పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహించే ఒక వ్యక్తికి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఇస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

# ఘోర రోడ్డు ప్రమాదం..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఆర్టీసీ బస్సు లారీ ఢీకొన్న ప్రమాదంలో 27 మంది ప్రయాణికులు గాయపడ్డ ఘటన గురు వారం సాయంత్రం పెద్దపల్లి మండలం అందు గులపల్లి సమీపంలో చోటుచేసుకుంది. అప్పన్నపే ఎట అందుగులపల్లి గ్రామాల మధ్య రాజీవ్ రహదారిపై రోడ్డు మరమ్మత్తులు జరుగు తున్న క్రమంలో వన్ వే లో వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గోదావరిఖని డిపోకు చెందిన ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు (TS02UB9326) కరీంనగర్ నుండి గోదావరి ఖని కి వస్తుండగా బస్సు డ్రైవర్ నాగేందర్ అతివేగంగా అజాగ్రత్తగా సెల్ఫోన్‌లో మాట్లాడుతూ అందుగులపల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న మట్టి లారీని ఢీకొట్టినట్లు ప్రయాణికులు తెలిపారు. ఈ ప్రమాదంలో కండక్టర్ తో పాటు బస్సులో ప్రయాణిస్తున్న 26 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల వివరాలు ఎనగందుల ప్రేమలత(60) కొత్తగట్టు, కొండ్ర రాధ(38), పెద్దపల్లి,చిరంజీవి(7) పెద్దపల్లి,నాగలక్ష్మి(36) మంచిర్యాల్, తనుశ్రీ (14) పెద్దపల్లి, మోక్ష శ్రీ (24) పెద్దపల్లి, సహస్ర(16) మంచిర్యాల్, కొయ్యడ సంపత్(45) రేపల్లెవాడ,కొయ్యడ రజిత(38) రేపల్లెవాడ,సౌజన్య(25) కన్నాల, శోభారాణి (48) మందమరి,కూకట్ల శ్రీనివాస్ (కండక్టర్) సుల్తానాబాద్,రాజమ్మ(60) జీడి నగర్,అనిల్ కుమార్ అందుగులపల్లి,సుజాత సుల్తానాబాద్, పావని(24) కొత్తగూడెం, కీర్తన (24),



కంపెల్లి రజిత (45), మడుపు అనిత (43), అంబాల సరిత (27), వైష్ణవి (13), దీపిక (18), మనోజ్ (17), ఎరుకల శోభారాణి (37), ఆశాలు (60) ప్రయాణికులు తీవ్రంగా గాయప డ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు స్థాని కుల సహాయంతో హుటాహుటిన క్షతగాత్రులను 108 వాహనం, అంబులెన్స్ లలో పెద్దపెల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడ్డ వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ పరామర్శించి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.





# భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం

*(మొదటి పేజి తరువాయి)*

సత్పతి అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమ స్యలు పరిష్కారం కాను న్నాయని అన్నారు. గురువారంతిమ్మాపూర్ మండల ంలోని తిమ్మాపూర్ రైతు వేదికలో, గన్నేరువరంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు ఒక్కొక్క సెక్షన్, అంశం వారీగా ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని అన్నారు. ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు కరీంనగర్ జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఏ అధికారి... ఎన్ని రోజులలో పరిష్కరి ంచాలి.... అది పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీల్ చేయాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికా రాలు కల్పించారని తెలిపారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యునల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖా స్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాదా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని అన్నారు. హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు .వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. 300 రూపాయల ఫీజుతో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు.భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి, తహసీల్దార్లు, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అభివృద్ధికి చర్యలు

**- దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్**

**సూర్య,వేములవాడ**

భక్తులకు ఇబ్బందులు కల్గకుండా వేములవాడ ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అన్నారు. గురువారం వేములవాడలో పర్యటించిన దేవాదయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝులతో కలిసి రాజ రాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు ఆశీర్వదించగా, ఈఓ వినోద్ తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పాత్రికేయులతో దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ దేవాలయ ఆలయ అభివృద్ధి కోసం 38 కోట్ల ప్రకటించారని అన్నారు. ఆగమ శాస్త్రం, వాస్తు అంశాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా ఆలయం పునః నిర్మాణం చేపట్టాలని కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన



వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తీర్ణం అభివృద్ధి కోసం ప్రభుత్వం 76 కోట్ల, అన్నదాన సూత్రానికి 35 కోట్ల మంజూరు చేసిందని అన్నారు. వేములవాడ దేవాలయ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి సమాంతరంగా జరగాలని లక్ష్యంతో రోడ్డు వెడల్పు పనులకు 47 కోట్ల నిధులు మంజూరు చేసిందని అన్నారు. అన్నదానం సత్రం నిర్మాణ పనులకు టెండర్ పూర్తి చేసామని అన్నారు. శృంగేరి పీఠాధిపతుల అనుమతి, ఆశీర్వాదం తీసుకొని ఆలయ అభివృద్ధి పనులు చేపడ్తున్నామని అన్నారు. రాబోయే నెలలో రొడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఆలయ పునర్నిర్మాణం సందర్భంగా స్వామివారికి జరిగే పూజలు ఎక్కడ ఆటంకం కలగదని, ఆగమ శాస్త్రం ప్రకారం పూజలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. స్వామి దర్శనం కోసం వచ్చే భక్తుల ఇబ్బందులు తొలగించేందుకు, భక్తులకు స్వామి దర్శనం వేగంగా కల్పించేందుకు మెరుగైన వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.శృంగేరి పీఠం అనుమతులు తీసుకున్న తర్వాత ఆలయ అభివృద్ధి పనులు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి జూన్ నెలలో ఆలయ పునర్నిర్మాణం పనులు ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు.

**- రాజన్న భక్తులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు**

ఈ సందర్భంగా భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనం కల్పించే స్థలాలను పరిశీలించారు. ఆలయ ఆవరణలో కళ్యాణ మండపం, అభిషేకం మండపం, కోడె కట్టుట, క్యూ లైన్ తదితర ఆర్జిత సేవల కోసం చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో స్థపతి వల్లినాయగం, ఆర్కిటెక్ సత్యనారాయణ, ఈఓ వినోద్, ఈఈ రాజేశ్, డీఈ రఘు నందన్, ఆర్అండ్ బీ సీఈ బిల్డింగ్స్ రాజేశ్వర్ రెడ్డి, ఆర్ అండ్ బీ సీఈ ఎలక్ట్రికల్ లింగారెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్ఈ బీ లక్ష్మణ్, జిల్లా ఈఈ వెంకట రమణయ్య, ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు నమిలికొండ రాజేశ్వర శర్మ, శరత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన సదస్సు

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హాజరయ్యారు**

**సూర్య బోయినపల్లి**

మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. భూ భారతి తో రైతులకు మేలు జరగనుందని అన్నారు. భూమిపై ఎవరికి ఎలాంటి హక్కులు ఉన్నాయో తెలిపే రికార్డుతో పాటు గ్రామాల వారిగా ఆ గ్రామంలో ఉన్న భూమి యజమానులు వారు కలిగి ఉన్న భూమి వివరాలను ఈ రికార్డులో పొందుపరుస్తారన్నారు. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి అక్కడ రికార్డుల తప్పుల సవరణకు అవకాశం సెక్షన్ ఫోర్ అండ్ రూల్ ఫోర్ వర్తిస్తుందన్నారు.



హక్కుల రికార్డుల తప్పుల సవరణకు భూమి హక్కులు ఉండే రికార్డుల్లో పేరు లేనివారు హక్కుల రికార్డుల్లో నమోదు చేసుకోవడానికి కొత్తగా చట్టం వచ్చిన ఒక సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులను రెవెన్యూ డివిజనల్ అధికారి లేదా జిల్లా కలెక్టర్లు పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. ధరణి చట్టంలో హక్కుల రికార్డు సవరణల కోసం నియమం లేదు తప్పుల సవరణకు కోర్టు లను ఆశ్రయించాల్సిందే అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కలెక్టర్లు సైతం ఇబ్బంది పడాల్సి వచ్చిందని గుర్తు చేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్, సిరిసిల్ల ఆర్డిఓ శంతబాయి, వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్, తహశీల్దార్ నారాయణరెడ్డి, ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మండల ఎంపీడీవో జయశీల, వ్యవసాయ అధికారిని ప్రణీత, బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్,మాజీ డిసి ఏం ఏస్ సురేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ సుధాకర్, డిప్యూటీ తహసిల్దార్ భూపేష్,ఏఎంసి వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పులి లక్ష్మీపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, నాయకులు కనయ్య, సంబ లక్ష్మిరాజం, మాజీ ఎంపిటిసిలు ఉయ్యాల శ్రీనివాస్, ఉపేందర్, మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు రైతులు ఉన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్షం

**- సిడిపిఓ సౌందర్య**

**సూర్య బోయిన్పల్లి**



మండలం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఫోషణ పక్షం వారోత్సవాలు నిర్వహించారు.సిడిపిఓ సౌందర్య మాట్లాడుతు ప్రతి గర్బిణి గర్భం దాల్చిన మొదటి నేల నుండి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు ప్రణాళిక, తల్లులకు పోషాక ఆహారం తీసుకోవాలి సూచించారు. హెల్త్ సూపర్వైజర్ హేమలత మాట్లాడుతూ గర్భిని శుకప్రసవాల గురించి వివరించారు. అనంతరం 6 నేలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమములు శ్రీమంతలు చేసారు.సూపర్వైజర్ శంకరమ్మ, నిర్మల, బిసి రాజ్‌కుమార్, ఏఎన్ఎం ఉషారాణి, అంగన్‌వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## ఐకెపి సెంటర్ ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

**సూర్య బోయినపల్లి**



మండలం దుంద్రాపల్లి గ్రామంలో ఐకెపి సెంటర్‌ను బోయిన్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ ప్రారంభించారు. రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలన్నారు. దళారులను నమ్మి రైతులు నష్టపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం అంజయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి బాబు, ఏపీఎం జయసుధ, ఏఈఓ, లక్ష్మణ్, బాబు, ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, అనంతరెడ్డి, జంగం పరుశురాం, పెద్ది అంజయ్య, దుంద్రపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**- ఏఎంసీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ**

**సూర్య గంభీరావుపేట**



రైతులు ధాన్యాన్ని దళా రులకు అమ్మి మోసపో వద్దని గంభీరావుపేట ఏఎంసీ చైర్మన్ కొమిరి శెట్టి విజయ సూచిం చారు. గురువారం మండల కేంద్రంతో పాటు మల్లుపల్లి నాగంపేట దమ్మన్నపేట జగదాంబ తండా నర్మాల దేశాయిపేట కొల్లమద్ది శ్రీగాద రాజుపేట కొత్తపల్లి లింగ న్నపేట మల్లారెడ్డిపేట గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొను గోలు కేంద్రాలను తహసిల్దార్ మారుతీ రెడ్డి తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని సూచించారు. ప్రభుత్వం ప్రతి గింజలు కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, ఏఎంసీ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, ఏపీఎం సుదర్శన్, ఏఎంసీ డైరెక్టర్లు, ఫ్యాక్స్ డైరెక్టర్లు, సీసీలు, సిఏలు, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఐసీడీఎస్ సూపర్వైజర్ మమత**

**సూర్య రుద్రంగి**



పోషక ఆహా రంతోనే సంపూర్ణ ఆరోగ్యం అందుతుం దని రుద్రంగి మండల ఐసీడీఎస్ సూపర్వైజర్ మమత అన్నారు. పోషణ పక్వడ్, పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం రుద్రంగి మండలం దేగావత్ తండా గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో తల్లులకు, గర్భవతులకు అంగన్వాడీ ఉపాధ్యాయులతో కలిసి ఐసీడీఎస్ సూపర్వైజర్ మమత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తున్న పాలు, కోడిగుడ్లు, పౌష్టికాహారం, గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న ఆరోగ్యలక్ష్మి సంపూర్ణ భోజన పథకం ద్వారా అందిస్తున్న పోషక ఆహారం తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నటరాజ్, కార్యదర్శులు, అంగన్వాడీ ఉపాధ్యాయులత పాటు గర్భవతులు, 6 నెలల పిల్లల తల్లులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల పథకాన్ని కొనసాగించాలి

**- సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణంలో అమలవుతున్న నూట ఒక్క రూపాయికి అంత్యక్రియల పథకాన్ని కొనసాగించాలని సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు పౌర సంక్షేమ సమితి సభ్యులు వేముల పోశెట్టి, దేవలపల్లి శ్రీరాములు తో కలిసి బియ్యంకార్ శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. పేద నేత కార్మికులు అధికంగా ఉన్న సిరిసిల్ల పట్టణంలో ఈ పథకం ద్వారా ఎంతో మంది లబ్ధి పొందుతున్నారన్నారు. అంత్యక్రియల పథకాన్ని కొనసాగిస్తున్న వారికి బిల్లులు చెల్లించడం లేదన్న విషయం తమ దృష్టికి వచ్చిందని, దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే చొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పేద ప్రజలు లబ్ధి పొందే ఈ పథకాన్ని నిరంతరాయంగా కొనసాగించాలని ఆయన సూచించారు. అవసరమైతే ఈ పథకం కొనసాగించేందుకు దాతల ద్వారా నిధులు సేకరించి, ప్రభుత్వం కూడా నిధులు మంజూరు చేసి ప్రత్యేక ట్రస్టు ఏర్పాటు చేయాలని,తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి మాత్రమే 101 రూపాయికి అంత్యక్రియల పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆయన తన ప్రకటనలో కోరారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# జగిత్యాల అభివృద్ధికి నిరంతర కృషి

## - నియోజకవర్గంలో అత్యధిక పల్లె దవాఖానాలు - ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాగా ఏర్పడ్డ తర్వాత పట్టణ పరిసర గ్రామాలను శివారు ప్రాంతాలను కలపడం వల్ల అభివృద్ధి వేగం పెరిగిందని తాను జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల పట్టణ 10వవార్డు లింగంపేటలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా 13 లక్షలతో నిర్మించిన బస్తి దవాఖాన ప్రారంభించి,వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో టీబీ అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు.అనంతరం పట్టణంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 10 లక్షలతో నిర్మించిన మరుగు దొడ్లను ప్రారంభించి, 8వ వార్డు భవానినగర్‌లో 14లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, రాష్ట్రంలోనే అత్యధిక పల్లె దవాఖానాలు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయ్యాయనీ తెలిపారు. జగిత్యాల మెడికల్





కాలేజీ, నర్సింగ్ కళాశాల,క్రిటికల్ కేర్ యూనిట్ ఇలా అన్ని విధాలుగా అభివృద్ధి జరిగి జగిత్యాల మెడికల్ హబ్‌గా మారిందన్నారు.జగిత్యాల జిల్లాగా ఏర్పడ్డ తర్వాత పట్టణ అభివృద్ధికి పరిసర గ్రామాలను శివారు ప్రాంతాలను కలపడం వల్ల అభివృద్ధి చెందిదన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో జాప్యానికి కారణం గత ప్రభుత్వ హయంలో నిధుల మంజూరు ఆలస్యమే ప్రధాన కారణం అని ఆరోపించారు. మెడికల్ కాలేజి మంజూరు చేసి గత ప్రభుత్వంలో నిధులు మంజూరు కాక కాంట్రాక్టర్ చేతులెత్తేసే పరిస్తితి వచ్చిందనీ అన్నారు.పక్క నియోజక వర్గాల్లో సైతం డబల్ బెడ్ రూం ఇండ్ల ను గత ప్రభుత్వం మంజూరు చేయటం జరిగింది అని ఎన్ని పూర్తి చేశారో చెప్పాలని అన్నారు. జగిత్యాలలో పేద ప్రజలకు అందుబాటులోకి 4520 డబల్ బెడ్ రూం ఇళ్లు నిర్మాణం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో బిల్లులు రాక కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి ఉంటే నేడు గత ప్రభుత్వంలో బకాయి బిల్లులు నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మంజూరు అవుతున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వం హయంలో ప్రెస్ క్లబ్ భవనం నిధులు మంజూరు చేశాం, భవనం పూర్తి అయినా బిల్లులు రాక చాలా ఇబ్బంది అయింది. బిల్లులు ఈ ప్రభుత్వంలో చెల్లించడం జరిగింది అని జర్నలిస్ట్ లకు విషయం తెలుసు అన్నారు. వ్యక్తి గతంగా విమర్శించడం వల్ల తనకు నష్టం కాదని,తన జీవితం తెరచిన పుస్తకం అన్నారు ఎమ్మెల్యే మాట్లాడారు. జగిత్యాల పట్టణం లో 18వేల కుటుంబాలకు ఉచిత కరెంట్ ఇస్తున్నాం. సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్ల, నూతన ఉద్యోగాలు,రుణ మాఫీ,ఇలా అన్ని రంగాల్లో ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ప్రజల డబ్బు ప్రజలకు అందించడమే ప్రజా ప్రతినిధుల బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ప్రమోద్, కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, అడువాల జ్యోతి లక్ష్మణ్, గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ భారతి రాజయ్య,చుక్క నవీన్, మాజీ ఎంపిటిసి తురగ రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ నరసయ్య, మాజీ కౌన్సిలర్ మల్లవ్వ తిరుమలయ్య, వార్డు నాయకులు ఎల్ జీ రమేష్, గోపి, శ్రీనివాస్, భాస్కర్ రావు, మాధవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్,చిరంజీవి ప్రవీణ్, కిషోర్ రెడ్డి, నరేష్, De మిలింద్, ae విజయ్, అనిల్ పట్టణ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఐకేపీ సెర్ప్ కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస, గుల్లపేట ఐకేపీ సెర్ప్ కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాల్లో వచ్చిన ధాన్యం వివరాలు, తేమ శాతం, రైతు నమోదు తదితర అంశాలను పరిశీలించారు. ధాన్యం కేంద్రంలో పోయగానే రైతులు తప్పని సరిగా అరబెట్టుకోవాలని, కుప్పగా ఉంచడం వల్ల రంగు మారే అవకాశం ఉంటుందని కాబట్టి కమిటీ సభ్యులు రైతులకు ఈ విషయంపై రెగ్యులర్‌గా తెలియజేయాలని అన్నారు. కొనుగోలు కి సంబందించి సంబందిత డాక్యుమెంట్లు అనగా ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, వ్యక్తి గత బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ ప్రతులు తప్పనిసరిగా తీసుకొని టాబ్‌లో నమోదు చేయాలనీ ఆదేశించారు. మౌళిక సదుపాయాలు ఉండాలని ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేయాలనీ కేంద్రం నిర్వాహకులకు, సిబ్బందికి సూచించడం జరిగినది. డిఆర్డివో రఘువరణ్, తహసీల్దార్ ఏ. శ్రీనివాస్,ఎంపిడివో రమాదేవి, నాయబ్ తహసీల్దార్ కార్తీక రెడ్డి,సివిల్ సప్లయ్ డి.టి. వరప్రసాద్,ఫుడ్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఏపీఎం వి.గంగాధర్, సెక్రటరీలు పాల్గొన్నారు.

## లిటిల్ జీనియస్ పాఠశాల ఎన్.సి.సి. విభాగాన్ని సందర్శించిన బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్

**సూర్య కోరుట్ల రూరల్**



లిటిల్ జీనియస్ హైస్కూల్‌లో ఎన్.సీ.సీ. నేష నల్ క్యాడేట్ కాప్స్ గత రెండు సంవత్సరాల క్రితం ప్రారంబ్‌మై రెండు సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న సంద ర్భంగా ఎన్.సి.సి, తొమ్మిదవ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ఏ.జయంత ఎన్.సి.సి.యూనిట్‌ను బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా క్యాడెట్‌లతో మాట్లాడారు. పెరేడ్స్ రికార్డులు, హాజరు పట్టిక్‌ను పరిశీలించారు, తరగతుల నిర్వహణ విధానాన్ని అడిగితెలుసుకున్నారు, ఎన్.సి.సికి సంబంధించిన విషయాలను ప్యానెల్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి మహాదేవ్, ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద, ప్రీ-ప్రైమరీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, స్కూల్ థర్డ్ ఆఫీసర్ సంగ మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే కనీస మద్దతు ధర

**- జిల్లా గ్రామీనాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలల్లోనే రైతులు ధాన్యం అమ్మి కనీస మద్దతు ధర పొందాలని, దళారులకు అమ్మి మోసపోవద్దని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ అన్నారు. గురువారం జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస, అనంతారంలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేయడం జరుగుతుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.తహసీల్దార్ శ్రీనివాస్, యంపిడిఓ. రమాదేవి, నాయబ్ తహసీల్దార్ కార్తీక రెడ్డి, సివిల్ సప్లయ్ అధికారులు వరప్రసాద్,రాజేంద్ర ప్రసాద్, ఎపియం వి. గంగాధర్, సిసిలు రవీందర్, శ్రీనివాస్,నాయకులు నందయ్య, జెలెందర్,విఓఏ.లు యమున, మంజుల, వివో అధ్యక్షురాలు కవిత,సిబ్బంది, పలువురు రైతులు,కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను పెంచాలి

**- జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి**

**సూర్య ధర్మపురి**



ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను పెంచాలని జగిత్యాల జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి అన్నారు.గురువారం ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రిని డాక్టర్ జైపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధర్మపురిలోని గైనకాలజిస్ట్‌లు, మత్తు వైద్య నిపుణులు, డాక్టర్లు,సిబ్బందితో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. వెల్గటూర్, బుగ్గారం మండల పరిసర ప్రాంతాల నుండి గర్భవతులను అధిక సంఖ్యలో సాధారణ కాన్పులకు తరలించాలని ఆశావర్కర్లు, ఏఎన్ఎం లకు నిర్దేశిత లక్ష్యాన్ని విధించారు. గర్భవతిగా నమోదు చేసినప్పటి నుంచే వారిని సాధారణ ప్రసవాలకు అనుగుణంగా మోటవేట్ చేయవలెనని సూచించారు. పౌష్టికాహారం తీసుకుంటూ యోగా, ఎక్సర్సైజ్ లాంటివి చేస్తే సాధారణ కాన్పులు సాధ్యమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవి, డిసిహెచ్ డాక్టర్ రామకృష్ణ, హెచ్ఈఓ రాజేశం, సూపర్వైజర్ శ్యామ్ పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సుకు సహకార సంఘాలు కృషి

**- జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్**

**సూర్య,రాయికల్**




అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని పురస్కరించుకొని రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ పాలకమండలి సభ్యులు సిబ్బంది సంఘ నూతన కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ మాట్లాడుతూ సహకార సంఘాలు రైతుల శ్రేయస్సు కోసం ఏర్పాటు చేసినయని, సహకార సంఘాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. అనంతరం సంఘ అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సుకు సహకార సంఘాలు కృషి చేస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సహకార అడిట్ అధికారి సత్యనారాయణ,సహకార శాఖ నోడల్ అధికారి సాయికుమార్ గౌడ్,జిల్లా సహకార శాఖ సిబ్బంది, సంఘ ఉపాధ్యక్షులు బేతి మోహన్ రెడ్డి,సంఘ డైరెక్టర్లు కుర్మ రాము,కైరం రమణ, కొల్ల నారాయణ, బోద భూమరాజం,ఇంచార్జి సీఈఓ కటుకం జగదీశ్, సంఘ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య మల్యాల**



మండలంలోని పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు.రైతులు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకోవాలని అన్నారు.రైతులకు కేంద్రాల్లోని తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బత్తిని మల్లేశ్వరి,శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి,మల్యాల, తక్కలపల్లి సింగల్ విండో చైర్మన్‌లు ముత్యాల రామ్, లింగారెడ్డి, తొట్ల చంద్ర శేఖర్, తాహసిల్దార్ మునేందర్, ఎంపీడీవో స్వాతి, ఏపీఓ రాజయ్య,కాంగ్రెస్ నాయకులు దొంగ ఆనంద రెడ్డి,దారం ఆదిరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, కంచర్ల లక్ష్మణ చారి, శనిగరపు తిరుపతి, ముత్యాల నరసింహారెడ్డి, తాళ్ల హరినాథ్, నేరెళ్ల సతీష్ రెడ్డి, సుల్తాన్ సుదర్శన్, సూర సాయి, నక్క అనిల్, బీ.వీ.రమణ పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బీర్పూర్, మోతి నగర్ గ్రామాల్లో సహకార సంఘం అధ్యక్షులు ముప్పాల రామచందర్ రావు ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ ముంతాజ్ బుద్ధిన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రదీప్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, గిరిధావర్ రాహుల్, పాలకవర్గ సభ్యులు చిగురు రాములు, వంగపల్లి కృష్ణారావు, నర్మెట్ల సతీష్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**సూర్య మంథని**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంథని మండలం ఎక్లాస్ పూర్, గంగాపురిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించగా, ఖానాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, శ్రీపాదకాలనీలో డైరెక్టర్ దాసరి లక్ష్మీ, అంగులూర్ కేంద్రాన్ని డైరెక్టర్ లెక్కల కిషన్ రెడ్డిలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు త్వరితగతిన కేంద్రాలను ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. సన్నచిన్నకారు రైతులను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం అధిక



ప్రాధాన్యతనిస్తుందని, ఇందులో భాగంగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రైతుభరోసా, సన్న వడ్లకు రూ.500బోనస్ అందిస్తుందని అన్నారు.అంతేగాకుండా బడుగు, బలహీన వర్గాల ప్రజలు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అందరు సమన్వయంతో పనిచేసి ధాన్యాన్ని తూకం వేయించి రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. అలాగే వెనువెంటనే ట్యాబ్ లో ధాన్యం వివరాలు నమోదు చేసి రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. గత సీజన్‌లో మాదిరిగానే ఈ సీజన్ లో కూడా సన్న వడ్లకు బోనస్ చెల్లింపు చేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో క్వింటాల్ కు 2 నుంచి 4కిలోల తరుగు తీసేవారని, తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క గింజ కటింగ్ లేకుండా మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్, అధికార యంత్రాగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని అన్నారు.అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, ఆకుల రాజబాబు, కొత్త శ్రీనివాస్, దేవళ్ళ విజయ్ కుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ-సురేష్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, సహకార శాఖ మానిటరింగ్ అధికారి పి. సురేందర్ రెడ్డి, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**సూర్య ఓదెల**

మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ఓదెల మండలంలోని ఇందుర్తి, బాయమ్మ పల్లి పోత్కపల్లి, తదితర గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షానికి వరి,మొక్కజొన్న పంటలు చాలావరకు దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న పంటలను స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు గురువారం రోజు పరిశీలించిన ఆయన రైతులకు ధైర్యం చెప్పారు. కష్టపడి పండించిన పంట నేల పాలు కావడం దురదృష్టకరమని అన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం ద్వారా సహాయం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మూలా ప్రేమ్ సాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## ఈ నెల 20న శ్రీ మడేలేశ్వరస్వామి దేవాలయ విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవం

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18 నుండి 20 ఆదివారం వరకు రాఘవాపూర్ గ్రామములో శ్రీ మడేలేశ్వరస్వామి దేవత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. 18 శుక్రవారం పంచమ విగ్రహముల ఊరేగింపు, గంగా సేకరణ, గణపతిపూజ, పుణ్యాహవాచనము, అఖండ దీపారాధన, జలధివాసము, మంగళహారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, 19 శనివారం రోజున ఉదయం గణపతి పూజ, మంటపరాధన, అగ్నిప్రతిష్ఠ, స్నపనము, ధాన్యాధివాసము, రాత్రి పుష్ప, ఫలధివాసము, శయ్యాధివాసము, హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, 20 ఆదివారం సప్తమి రోజున ఉదయం గం.10-41 ని.లకు ఉత్తరాషాడ నక్షత్ర యుక్త మిధునలగ్న పుష్కరాంశ సుముహూర్తమున శ్రీ మడేలేశ్వరస్వామి యంత్ర విగ్రహ ప్రతిష్టాపన, పూర్ణాహుతి, కుంభ ఉద్వాసన, శాంతి కళ్యాణము, హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, అన్నప్రసాద కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు రజక సంఘం నాయకులు తెలిపారు.

## నేడు స్వర్గీయ శ్రీపాదరావు బస్ స్టాండ్ కు భూమి పూజ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేటలోని ప్రధాన చౌరస్తాలో మాజీ శాసన సభాపతి శ్రీపాదరావు స్మారక బస్ స్టాండ్ కు శుక్రవారం ఉదయం 08:00లకు భూమిపూజ చేయనున్నట్లు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శివ తెలిపారు.గతంలో ఇక్కడ కొందరు నాయకులు కూల్చివేసిన స్థలంలోనే సకల సౌకర్యాలతో శ్రీపాదరావు స్మారక ప్రయాణ ప్రాంగణాన్ని పునర్నిర్మిస్తున్నట్లు దాసరి శివ వెల్లడించారు.కొన్ని రోజుల క్రితం నూతన బస్ స్టాండ్ స్థలంలో మంత్రి శ్రీధర్ బాబు చేతి బోరును నిర్మించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి గ్రామ ప్రజలు హాజరుకావాలని ఆయన కోరారు.

## 9వ తరగతి మా ప్రభుత్వ పాఠశాలలో చేరండి

- ప్రభుత్వ పాఠశాలలోనే సకల సౌకర్యాలు
- కల్వచెర్ల హేచ్.ఎం శోభన్ రావు

**సూర్య సెంటినరీ కాలనీ**



మా ప్రభుత్వ పాఠశా లలో 9వ తరగతి చేరాలని రామగిరి మండలం కల్వచర్ల జడ్పీహెచ్ఎస్ ప్రభు త్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తూము శోభన్ రావు కోరారు. రత్నాపూర్ ప్రభుత్వ పాఠ శాలలో 8వ తరగతి పూర్తి అవుతున్న విద్యార్థులతో ఆయన గురువారం సమావేశం అయ్యారు. ఇక్కడ సకల సౌకర్యాలు ఉన్నాయని అదే తరహాలో తమ పాఠశాలలో కూడా సకల సౌకర్యాలు ఉన్నాయని ఆయన విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వము విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యము కల్పించిందని, నాణ్యమైన విద్యను అందించేందుకు అర్హులైన ఉపాధ్యాయుల నియమించిందని ఆయన తెలిపారు. ఇక్కడ ప్రభుత్వ పాఠశాలను వీడే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల మోజులో పడవద్దని అందుకే కలవచర్ల ప్రభుత్వ పాఠశాలలో చేరాలని తమ విద్యార్థులకు సూచించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు డి.వనజ, జి. సత్యనారాయణ, జీ.దేవేందర్,.ఏ.వెంకటేశం, ఏ.రవి, ఎం.శంకర్ పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయండి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




ఈనెల 25, 26, 27 తేదీల్లో ఖమ్మం జిల్లా లో జరగబోయే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయాలని పెద్దపెల్లి జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్క రించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను పరిష్కరించ డంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తికావడానికి వస్తున్నప్పటికీ ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. కోట్లలో ఫీజు రీయిబర్స్మెంట్, స్కాలర్షిప్‌ల బకాయిలు పెండింగ్‌లో ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో సరైన మౌలిక సదుపాయాలు లేవని విద్యార్థుల సమస్యలను పట్టించుకునే వారే కరువయ్యారని అన్నారు. ఈ మహాసభలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పాలకవర్గాలు అవిలంబిస్తున్న విధానాలపై మూడు రోజుల పాటు చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ చేయడానికి మహాసభలు వేదిక కాబోతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాజు, మణిరత్నం, అభిరామ్, నాయకులు హరీష్, వినయ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ గౌరవ టూర్ సమ్మర్ స్పెషల్ ప్యాకేజ్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

హైదరాబాద్ నుంచి భారత్ గౌరవ ట్రైన్ యాత్ర సమ్మర్ స్పెషల్ ప్యాకేజ్ అందుబాటులో ఉన్నాయని జనరల్ మేనేజర్ టూరిజం డి.ఎస్.జి.పి కిషోర్ గురువారం తెలిపారు.భారత రైల్వే క్యాటరింగ్ & టూరిజం కార్పొరేషన్ ద్వారా భారత గౌరవ టూర్ పేరుతో ప్రత్యేకంగా దేశంలోని వివిధ పర్యాటక ప్రాంతాలను హైదరాబాద్ నుంచి పర్యటనకు ప్యాకేజీలు తయారు చేసిందని, వీటిలో ట్రైన్ జర్నీ బస్ జర్నీ హెూటల్ భోజన ఖర్చులు, గైడ్‌తో సహా సైట్ సీయింగ్ ఉంటాయని అన్నారు.భారత గౌరవ టూర్‌లో భాగంగా హైదరాబాద్ నుంచి ఐదు ప్యాకేజీ లలో ప్రత్యేక ట్రైన్లు ఉన్నాయని తెలిపారు. భారత రైల్వే సంస్థ నిర్వహిస్తున్న భారత గౌరవ టూర్‌లో పాల్గొనాలి అనుకుంటే www.irctctourism.com వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో లేదా సికింద్రాబాద్ రోడ్డు లోని ఐ.ఆర్.సి.టి.సి, మూడవ ఫ్లోర్, ఆక్స్ఫర్డ్ ప్లాజా, సికింద్రాబాద్ నందు బుక్ చేసుకోవాలని, ఇతర వివరాలకు 04027702407, 9701360701, 9281495845, 9281495843, 9281030750, 9281030740 ఫోన్ నెంబర్లను అంత సంప్రదించాలని పేర్కొన్నారు.

## చైతన్య జ్యోతి జిల్లా సమాఖ్య నూతన పాలకవర్గం సభ్యుల నియామకం పూర్తి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




చైతన్య జ్యోతి జిల్లా సమాఖ్య నూతన పాలకవర్గం సభ్యుల నియామకం పూర్తయిందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని ఎన్నికల అధికారిగా జిల్లా సహకార అధికారి కార్యాలయ సిబ్బంది అనూష పర్యవేక్షకులుగా మండల సమాఖ్యలో నూతన అధ్యక్షులు, చైతన్య జ్యోతి జిల్లా సమాఖ్య సభ్యులు అందరూ కలిసి జిల్లా సమైక్య నూతన పాలకవర్గ సభ్యుల నియామకం చేశారు. జిల్లా సమాఖ్య పాలక వర్గం సభ్యుల నుంచి పదాదికారులుగా పాలకుర్తి మండలం నుంచి ఎస్.స్నేహ అధ్యక్షురాలిగా,ముత్తారం మండలం నుంచి జే. శోభ కార్యదర్శి, పెద్దపల్లి మండలం నుండి జి.స్వప్న కోశాధికారిగా నియమితులయ్యారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జె. రవి కుమార్, డిపిఎం కె.రవి, జిల్లా సమాఖ్య సిబ్బంది అన్ని మండల సమాఖ్య నూతన అధ్యక్షులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా గాయత్రి డిగ్రీ అండ్ పీ.జీ కళాశాల ఫేర్ వెల్ డే సంబరాలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాఘవా పూర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో గాయత్రి డిగ్రీ అండ్ పి జి కళాశాల వీడ్కోలు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యతోనే కాకుండా జీవన నైపుణ్యాలు పెంపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని అన్నారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగాల పైనే దృష్టి పెట్టకుండా, ప్రైవేట్ రంగంలో కూడా అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ పోటీని తట్టుకోవాలంటే విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దాన్ని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తే విజయం తప్పక వరిస్తుంది అన్నారు. డిగ్రీ విద్య పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ వారు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు చేరుకొని, మన విద్యాసంస్థకు, తల్లి దండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. ఇటీవల శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఉత్తేజపరిచాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె. రవీందర్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# లాడ్జిలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**- జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే**

**సూర్య, వేములవాడ**

లాడ్జీలలో బస కోసం వచ్చే వారి భద్రత దృష్ట్యా లాడ్జి యజమానులు తప్పనిసరిగా లాడ్జీలలో సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటుగా లాడ్జీలలో బస కోసం వచ్చే వారి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని,లాడ్జీలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే హెచ్చరించారు.బుధవారం రోజున వేములవాడ పట్టణ పరిధిలో ఉన్న లాడ్జీలలో 10 టీమ్‌ల గా ఏర్పడి 50 లాడ్జీలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి లాడ్జీలలో సీసీ కెమెరాలు లేని 04 లాడ్జీలకు తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ ఎన్ఫోర్స్మెంట్ యాక్ట్ ప్రకారం నోటీసులు జారీ చేయడం జరిగిందని అన్నారు. విఘ్నేశ్వర లాడ్జ్, దేవన్న లాడ్జ్, రేణుక మాత లాడ్జ్,



చిట్టి బాబు కాంప్లెక్స్‌లకు నోటీసులు జారీ చేయడం జరిగిందని వెల్లడించారు.అట్టి లాడ్జి యజమానులు నిర్దిష్ట సమయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని యెడల జరిమానా, కేసులు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లాడ్జిలలో అసాంఘిక కార్యాలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, పోలీస్ శాఖ లాడ్జిలలో ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, లాడ్జిలలో బసకోసం వచ్చే వారి ఆధార్ కార్డులు, ఇతర ఐడెంటిటీ కార్డులు తప్పకుండ తీసుకోని రికార్డుల నిర్వహణ ఉండాలని, లాడ్జిలో భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, ఎవరైన కొత్తవారు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి సమచారం ఇవ్వాలని సూచించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో చర్యలు

**- ఏసీపీ శ్రీనివాస్ జి**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటే ప్రమాదాలను నివారించవచ్చని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి అన్నారు. గురువారం హుజురాబాద్ కెసి క్యాంపు లోని తన కార్యాలయంలో రోడ్డు ప్రమాదాలపై పోలీస్ అధికారులు, హైవే అథారిటీ అధికారులు, డిబిఎల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ప్రదేశాలు గుర్తించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,సబ్ డివిజన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న ప్రదేశాలను గుర్తించడం జరిగిందన్నారు.



ప్రమాదాలకు కారణమయ్యే ప్రదేశాలలో రంబుల్ స్ట్రిప్స్, బ్లింకర్స్‌తో పాటు రోడ్డు ప్రమాద హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. డిబిఎల్ వారు రోడ్డు నిర్మాణం చేస్తున్న సమయంలో కూడా తగు జాగ్రత్తలు పాటిస్తూ అవసరమైన ప్రదేశాలలో రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయడంతో పాటు బ్లింకర్స్ ను కూడా పెట్టాలని సూచించారు. ప్రతి రోజు డిబియల్ కంపెనీ పని షెడ్యూల్‌కు సంబంధించి కనీసం 24 గంటల ముందు సంబంధిత ఎస్‌హెచ్‌ఓకి సమాచారం అందించాలని అన్నారు. డ్రైవర్లు మద్యం సేవించి వాహనం నడిపిస్తున్నారా అనే దానిపై, ముఖ్యంగా అర్ధ రాత్రి సమయంలో తరచుగా తనిఖీలు నిర్వహించాలని డీబీఎల్ అధికారులను ఆదేశించారు.రాత్రి వేళలో ప్రమాదం జరిగే ప్రదేశాలలో స్ట్రీట్ లైట్ల ఏర్పాటు కూడా చేసేలా కృషి చేస్తామన్నారు. అలాగే హైవే అధికారులతో మెరుగైన సమన్వయం కోసం ఒక వాట్సాప్ గ్రూప్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ సమీక్షా సమావేశం లో హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట సిఐలు వరగంటి రవి, కిషోర్, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు, హైవే అథారిటీ అధికారులతో పాటు డిబిఎల్ అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీపై పోలీస్ కళాబృందంచే అవగాహన

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి బస్టాండ్ వద్ద ట్రాఫిక్ రూల్స్ రోడ్ సేఫ్టీపై పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరుగు అనర్థాలు, సీటు బెల్టు ధరించకపోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం తదితర అంశాలపై సన్నివేశం, పాటల రూపంలో వివరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ ఎస్సై రవికాంత్‌లు మాట్లాడుతూ సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, హెల్మెట్



అవశ్యకతను వివరించారు. బస్‌లలో ప్రయాణం చేసేటపుడు కిటికీల నుంచి చేతులు బయట పెట్టరాదని, లైసెన్సు లేకుండా, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపొద్దన్నారు. సిగ్నల్స్‌ను చూసి రోడ్డు దాటాలని, వాహనం నడిపేటపుడు సెల్‌ఫోన్‌లో మాట్లాడవద్దని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వాహనదారులు వాహనాలకు సంబంధించిన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్ ఇతర పత్రాలను కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా తమ ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు. కళాబృందం ప్రదర్శించిన సన్నివేశాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# పోలీస్ స్టేషన్ ముందు బిఆర్ఎస్ నాయకుల ఆందోళన

**సూర్య, గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఫోటో ఫ్లెక్సీలో పెట్టాలన్నందుకు బిఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నాయకులు దాడి చేశారని, కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ గంభీరావుపేట పోలీస్ స్టేషన్ ముందు బిఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. బిఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టడం సరికాదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, గంభీరావుపేట మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, పట్టణ అధ్యక్షుడు వెంకట్ యాదవ్, గోగు లింగం యాదవ్, దయాకర్ రావులతో పాటు సిరిసిల్ల, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాల నాయకులు పాల్గొన్నారు.

# డీటీఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య, రుద్రంగి**



డీటీఎఫ్ రుద్రంగి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నికల పరిశీలకులుగా డీటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బూర సదానందం, ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షులు వంగ తిరుపతిల ఆధ్వర్యంలో గురువారం డీటీఎఫ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డీటీఎఫ్ రుద్రంగి మండల శాఖ నూతన అధ్యక్షులుగా గడప వేణు, ప్రధాన కార్యదర్శిగా కొప్పు శ్రీధర్, జిల్లా కౌన్సిలర్‌గా కొండ్లేపు గోపి, ఉపాధ్యక్షులుగా గద్దమీది రోహిత్, మన్నాల మాధవి, కార్యదర్శులుగా భూక్య తిరుపతి, అల్వాల జయశ్రీ, మామిడి తిరుపతి, ఆడిట్ కమిటీ చైర్మన్‌గా బొక్కెన వసంతయ్య, సభ్యులుగా మానస, షేక్ హైమద్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ రుద్రంగి మండల శాఖ నూతన అధ్యక్షులు గడప వేణు మాట్లాడుతూ మండల పరిధిలో ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ స్టేట్ కౌన్సిలర్లు అంబటి శంకర్, మంగళగిరి చక్రపాణిలతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 5వ మహాసభను విజయవంతం చేయాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**



ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్ కుమార్, మల్లారపు ప్రశాంత్ అన్నారు. గురువారం రోజున జిల్లా కేంద్రంలో రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్స్ జిల్లా కమిటీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్ కుమార్, మల్లారపు ప్రశాంత్ లు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలు ఈనెల ఏప్రిల్ 25,26,27 తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచి పోయిన విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పెండింగ్ లో ఉన్న దాదాపు 8 వేల కోట్ల స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్య సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక సతమతమవుతున్నారన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్,జిల్లా కమిటీ సభ్యులు సామల్ల సాయి భరత్,కడారీ శివ, నాయకులు శ్రీధర్,రాబిన్సన్,సాయి,చరణ్,అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ముందు చలివేంద్రం ఏర్పాటు

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణం లోని మున్సిపల్ కార్యాలయం ముందు కార్మిక శాఖ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ కార్మికులు ఎండాకాలంలో ఎండ తీవ్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎండ తీవ్రత గురికాకుండా కొన్ని సలహాలు సూచనలు చెప్పారు. ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు ఎండ ఎక్కువగా ఉన్న రోజుల్లో గొడుగు తప్పనిసరి వాడాలని, దూదితో నేయబడిన తెలుపు లేదా లేత రంగు గల పరుచోటి వస్త్రాలను ధరించాలని, నెత్తిపై టోపీ లేదా రుమాలు పెట్టుకోవాలని సూచించారు. ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు నీరు ఎక్కువగా సేవించాలని ఉప్పు కలిపిన మజ్జిగ చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజ్ నీరు వెరైటేషన్ ద్రవం త్రాగవచ్చును అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అశోక్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగుమంటి ఎల్లారెడ్డి, సిపిఎం నాయకులు ముక్తి కాంతం అశోక్, మల్లారం ప్రశాంత్,ఏఐటీసి నాయకులు కదారి రాములు తదితరులు పాల్గొన్నారు.

# బిసిల హక్కులకై పోరాటం చేయాలి

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి వీరబోయిన తిరుపతి యాదవ్**

**సూర్య, కోనరావుపేట**



బీసీలకు రాజ్యాంగ బద్ధమైన విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో జరుగుతున్న అన్యాయం, హక్కులపైన పోరాటం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి వీరబోయిన తిరుపతి యాదవ్ అన్నారు. గురువారం కొలనూర్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి, బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు.జాతీయ స్థాయిలో కుల గణన చేపట్టాలన్నారు. EWS(ఏకానామికల్ వీకర్ సెక్షన్) వల్ల బీసీ లకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈబ్ల్యూఎస్ ని రద్దు చెయ్యాలన్నారు.విద్య, ఉద్యోగాల్లో, పంచాయతీ ఎలక్షన్స్ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో 42 శాతం ఆమోదం పొందిన బీసీ బిల్లు ని 9 వ షెడ్యూల్లో చేర్చి, చట్ట బద్ధత కల్పించి, పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలన్నారు.కేంద్రంలో బీసీ లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు.మహిళలకు చట్టసభల్లో ఆమోదం పొందిన 33% రిజర్వేషన్ సబ్ కోట బీసీ మహిళలకు 50% కేటాయించాలన్నారు.

# ఎమ్మార్పీఎస్ పదవి నుండి తొలగింపు

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన పెద్దపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్ష పదవి నుండి దాసరి సతీష్ ను తొలగించినట్లు ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి అంబాల నరేష్ మాదిగ, పట్టణ అధ్యక్షుడు పెర్క సాగర్ మాదిగ గురువారం ఒక ప్రకటనలో ప్రకటించారు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాలు అలుపెరుగని పోరాటాలు చేస్తూ ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నామని, సంబరాలు చేసుకోవడం కోసం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పర్మిషన్ ఇవ్వాలని కోరారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పెద్దపల్లి మండల అధ్యక్షుడుపై క్రమశిక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# ఎల్కతుర్తి సభ కాంగ్రెస్ పతనానికి పునాది

## - హామీలపై నిలదీస్తే పోలీస్ కేసులు - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్ర సాధనకై పుట్టిన పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఎల్కతుర్తి బహిరంగ సభ విజయవంతం చేయాలని, ఆ సభతో కాంగ్రెస్ పతనానికి పునాది పడుతుందని హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో ఆయన ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో తలపెట్టిన బహిరంగ సభకు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ కథానాయకులై కదలి రావాలని



అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం నుంచి సుమారు లక్ష మంది తరలిరావాలని ఆయన అన్నారు. ఎల్కతుర్తి సభ జనసంద్రంగా మారాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి హుజురాబాద్ కంచుకోట అని అన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కంటే ఎక్కువ మంది హాజరై హుజురాబాద్ నియోజకవర్గం సత్తా చాటాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని నెరవేర్చే వరకు వదిలిపెట్టేదే లేదని అన్నారు. హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తే తనపై కేసులు నమోదు చేస్తున్నారని, ఎన్ని కేసులు పెట్టిన ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని నెరవేర్చే వరకు పోరాటానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లోనే ప్రజల నుంచి భారీ వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న విధానాల పట్ల రాష్ట్ర ప్రజలు విరక్తి చెంది ఉన్నారని, రాబోయే రోజుల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీదే అధికారం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, ప్రతాప రెడ్డి, లక్ష్మారెడ్డి, రమణ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఈనెల 22న రాములోరి హుండీ లెక్కింపు

**సూర్య, ఇల్లందకుంట**

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం యొక్క హుండీలను దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో ఈనెల 22 మంగళవారం ఉదయం 9 గంటలకు లెక్కించడం జరుగుతుందని, హుండీ లెక్కింపు నందు ఆసక్తిగల భక్తులు అదే రోజు ఉదయం 9 గంటల లోపు డ్రెస్ కోడ్ (లుంగీ, బనియన్)తో హాజరు కాగలరని ఆలయ ఈవో కందుల సుధాకర్ ప్రకటన ద్వారా తెలియజేశారు.


### ప్రకటన

హిందూ కుష్టు నివారణ్ సంఘ్, (H.K.N.S.) జమ్మికుంటలో గతంలో ఉద్యోగిగా పని చేసి మృతి చెందిన ఎన్. ఆనందమ్మ తండ్రి: గోపాల కృష్ణ గ్రా: అబాది జమ్మికుంటకు సంబంధించిన వారసులు ఎవరైనా ఉంటే ఈ ప్రకటన వెలవడిన తేదీ. 18/04/2025 నుండి వారం (7) రోజులలో తగిన న్యాయపరమైన ఆధార ములతో ఈ క్రింది వారిని సంప్రదించ గలరు. గడువు తీరిన అనంతరం వచ్చిన అభ్యంతరాలు పరిగణలోకి తీసుకోబడవు.

V.జగదీష్ చందర్ రావు, అడ్వకేట్, కరీంనగర్
సెల్. 9849664755



### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


# గిరిజనుల అభివృద్ధికై కాంగ్రెస్ పథకం హర్షనీయం

## - ఇందిరా గిరి సోలార్ జల వికాసం పథకం గిరిజనులకు లాభాదాయకం
## - లంబాడీల ఐక్యవేదిక రాష్ట్రఇంచార్జ్ బానోత్ నరేష్ నాయక్

**సూర్య, కొత్తపల్లి**

గిరిజనుల అభివృద్ధికై కాంగ్రెస్ ప్రభుత్వ పథకం హర్షనీయం, ఇందిరా గిరి సోలార్ జల వికాస్ గిరిజనులకు లాభాదాయకంగా ఉంటున్నదని లంబాడిలా ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జ్ బానోత్ నరేష్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన గిరిజన సంఘాల నాయకులతో కలిసి ప్రభుత్వానికి,సిఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పథకంతో తెలంగాణ రాష్ట్రంలోని పోడు భూముల పట్టాలు అందుకున్న గిరిజన రైతులకు మేలు జరగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా గిరి సోలార్ జల వికాసం పథకం ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. దీనితో పోడు



పట్టాలు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ అందుకున్న లబ్దిదారులకు ఈ పథకం కింద జియో లాజికల్ సర్వే చేయించి బోరు వేయించి,వాటికి సోలార్ మోటర్లు బిగించి రైతులకు జీవనోపాధి కల్పించేందుకు పథకాన్ని రెండు జిల్లాలలో ఆదిలాబాద్ మరియు కొత్తగూడెంలో పైలట్ ప్రాజెక్టుగా మొదలు పెట్టారు. ఈ పథకానికి గాను సుమారు 12,500 కోట్ల రూపాయలు కేటాయించినట్లు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క తెలిపారని దీనిని గిరిజన అడవి బిడలు, పోడు భూముల రైతులం స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ పథకంను జిల్లాలో కూడా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా లబ్దిదారులను గుర్తించి న్యాయం చేయగలరని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జి బానోత్ నరేష్ నాయక్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇస్లావత్ రాజు నాయక్,అజిమీరా అమృత్ లాల్, దేశాయ్, అజిమీరా మదన్ నాయక్, తిరుపతి నాయక్‌లు పాల్గొన్నారు.

### లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ నియామకం

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**





లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ నియామకం చేస్తూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేష్ ఉత్తర్వులు జారీ చేశారు. డిప్యూటీ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా తణుకు మహేష్, అసిస్టెంట్ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా కొండ్ర మౌనిక నియమితులయ్యారు. వీరు ఆర్థిక స్థోమత లేని నిందితులకు ఉచితంగా న్యాయ సహాయము అందిస్తారు. కాగా ఇట్టి లీగల్ డిఫెన్స్ కౌన్సిల్స్‌ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు అభినందించారు.

### గాలికుంటు వ్యాధిపై అవగాహన కార్యక్రమం

**సూర్య, గన్నేరువరం**



పశుసంవర్ధక శాఖ గన్నేరువరం మండలంలో కాసింపేట గ్రామంలో నిర్వహించిన గాలికుంటు నివారణ కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా పశువర్ధక శాఖ అధికారి డా.సుధాకర్, జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్ కుమార్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి సుధాకర్ మాట్లాడుతూ గాలికుంటు నివారణ టీకాలు చేసుకోవాలని రైతులకు తెలిపారు. గాలికుంటు వ్యాధి వచ్చిన పశువు పాల ఉత్పత్తి తగ్గును. ఆ పశువుకు మరణం సంభవించును కాబట్టి పాడి రైతులు నష్టపోకుండా గాలికుంటు టీకాలు వేసుకొని కోరారు. ఈ కార్యక్రమంలో డా. సురేందర్ రెడ్డి, పి. అభిషేక్ రెడ్డి,గంప వెంకన్న, బద్దం సంపత్ రెడ్డి,పాల ఉత్పత్తిదారుల డైరీ ప్రెసిడెంట్ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

### జాతీయస్థాయి ఒలంపియాడ్‌లో పారమిత విద్యార్థుల ప్రతిభ

**సూర్య, కరీంనగర్**



ఇటీవల ఇండియన్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ (ఐ.యన్.టి.యస్.ఓ.) విజయవాడ వారు వివిధ సబ్జెక్టులకు నిర్వహించిన ఒలంపియాడ్ పోటీలలో స్థానిక కొత్తపల్లి మండలం పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయిలో 8మంది విద్యార్థు టాప్ 5 స్థానాలను కైవశం చేసుకున్నారు. ఇందులో భాగంగా గణితంలో 6వ తరగతికి చెందిన టి.విరాట్ జాతీయ స్థాయిలో 4వ ర్యాంకు,7వ తరగతికి చెందిన ఎ.ఆశ్రిత్ జాతీయ స్థాయిలో 2వ ర్యాంకు,తిలక్ ఇన్సాని జాతీయస్థాయిలో 3వ ర్యాంకు,8వ తరగతికి చెందిన వెల్డి హర్షిని, సిరి రెడ్డి జాతీయస్థాయిలో 5వ ర్యాంకు, ఆప్టిట్యూడ్ విభాగంలో 7వ తరగతికి చెందిన ఆశ్రిత్ జాతీయస్థాయిలో 5వ ర్యాంకు,8వ తరగతికి చెందిన జె.సాయి రిషిత్ జాతీయస్థాయిలో మూడవ ర్యాంకు సాధించి బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లు సాధించారని ప్రధానోపాధ్యాయుడు గోపిక్రిష్ణ తెలిపారు. వీరితోపాటు 23 మంది విద్యార్థులు గణితము, ఆప్టిట్యూడ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో పథకాలు సాధించిన విద్యార్థులను పారమిత హెరిటేజ్ పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, టి.యస్.వి. రమణ, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, కె.హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపిక్రిష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, గైడ్ టీచర్స్ ప్రదీప్ కుమార్, అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ 6 గ్యారంటీలను పాతరేసింది

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు**

**సూర్య, తిమ్మాపూర్/ కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను మరిచిపోయిందని, నూరు రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్న మాటలను, 420 హామీలను అటకెక్కించిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. బిజెపి మండలాధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి ఆధ్వర్యంలో గురువారం రోజున తిమ్మాపూర్ మండలం మక్తపల్లిలో సంఘటన సంరచన అభియాన్ (సంస్థాగత నిర్మాణం) ప్రోగ్రాం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూమండలంలో పార్టీ ని మరింత బలోపేతం చేయాలనీ, ఆ దిశగా పోలింగ్ బూత్ మొదలుకొని మండల కమిటీ వరకు పూర్తిస్థాయిలో పార్టీ నిర్మాణం జరగాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలెప్పుడు వచ్చినా ఎదుర్కోవడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని తెలిపారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, బీజేవైఎం మండలాధ్యక్షులు గద్దం అరుణ్, మండల నాయకులు, కార్యకర్తలు, పోలింగ్ బూత్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

### అపర భద్రాద్రిలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

**సూర్య, ఇల్లందుకుంట**



అపర అయోధ్య- అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఈనెల 4 నుండి 16 వరకు అంగరంగ వైభవంగా జరిగిన బ్రహ్మోత్సవాలు చివరి రోజు సప్తవర్ణాలు, స్వామి వారి ఏకాంత సేవతో ముగిసాయి. ఇందులో భాగంగా స్వామివారికి బుధవారం రాత్రి 7 గంటలకు సప్తవర్ణాలు కార్యక్రమంలో భాజా భజంత్రీలు, మేళ తాళాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు రామాచార్యులు, వంశీధరాచార్యులు వేద మంత్రోచ్చారణలతో పల్లకిలో గుడి చుట్టూ ఏడు చుట్లు తిప్పి ఏడు రకాల సంగీత పాటలు వినిపించి, అద్దాల మేడలో స్వామివారిని ఏకాంత సేవ గావించారు. ఏకాంత సేవలో భాగంగా స్వామివారికి జోల పాట పాడి పడుకోబెట్టడంతో బ్రహ్మోత్సవాల కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కందుల సుధాకర్, జూనియర్ అసిస్టెంట్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పోన గంటి సంపత్ ఆధ్వర్యంలో జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రైతులకు ఉపయోగ పడేలా కొనుగోలు కేంద్రం ఉండాలని అధికారులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. దళారులు రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదన్నారు. ప్రతి ధాన్యం గింజను మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న, వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ మామిడి తిరుపతిరెడ్డి, తహసీల్దార్ రమేష్, మార్కెట్ సెక్రటరీ ఆర్ మల్లేష్, హమాలీ అధ్యక్షుడు రాజేశ్వరరావు, మార్కెట్ డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట దాన్యం కొనుగోలు కేంద్రంలో ఫ్లెక్సీ వివాదం...

**- ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉద్రిక్తత..**

**- స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఫోటో ఎందుకు పెట్టలేదని అధికారుల నిలదీసిన బిఆర్ఎస్ నాయకులు.**

**- బిఆర్ఎస్ -కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట**

**- బిఆర్ఎస్ నాయకులను స్టేషన్ కు తరలించిన పోలీసులు**



**సూర్య గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో బిఆర్ఎస్- కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. గురువారం కొనుగోలు కేంద్రంను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ క్కోరి శెట్టి విజయ, తహసీల్దార్ మారుతి రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు ప్రారంభించడానికి వచ్చారు. కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న బిఆర్ఎస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఫోటో ఫ్లెక్సీలో ప్రోటో కాల్ ప్రకారం ఎందుకు పెట్టలేదని నిలదీశారు. కొనుగోలు కేంద్రంలోని ఫ్లెక్సీ ని బిఆర్ఎస్ నాయకులు తీసివేయడంతో మాట మాట పెరిగి బిఆర్ఎస్- కాంగ్రెస్ నాయకులు తోపులాటకు దారితీసింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు ఏఎంసీ వైస్ చెర్మన్ అంజి రెడ్డి బి ఆర్ ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు వెంకట్ యాదవ్ సీనియర్ నాయకుడు గోగు లింగం యాదవ్ ల మధ్య మాటల యుద్ధం కాస్త కొట్టుకునే స్థాయికి చేరింది.దీంతో అక్కడికి చేరుకున్న ఎస్ఐ ప్రేమానందం బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకట్ యాదవ్, సీనియర్ నాయకుడు గోగు లింగం యాదవ్ లనుఅదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు.

**- బండి సంజయ్ ఫోటో లేదని...**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కేంద్ర సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ ఫోటో ఫ్లెక్సీలో ఎందుకు పెట్టడం లేదని గంభీరావుపేట మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి అధికారులను నిలదీశారు. కొనుగోలు కేంద్రాలలో ఒక బస్తాకు 40 కిలోల 600 గ్రాములు పెట్టాల్సి ఉండగా 43 కిలోలు పెడుతున్నారని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాలలో అధిక తూకం వేస్తున్నారని పలువురు రైతులు ఆరోపించారు.

# అంగన్వాడీల్లో ఆటపాటలతో విద్యాబోధన

**- ఆరేండ్ల లోపు పిల్లల్ని అంగన్వాడీలో చేర్పించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అంగన్వాడీ కేంద్రాలలో ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరంలో ఆరేండ్లలోపు పిల్లలందరినీ అంగన్వాడీల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఐసిడిఎస్, కరీంనగర్ రూరల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడీల్లో పూర్వ ప్రాథమిక విద్యకు ఉపయోగించే బోధన ఉపకరణాలను ఎల్ ఎం డి కాలనీలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో ప్రదర్శించారు. ఈ ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



అంగన్వాడీల్లో ప్రతి నెలా ఏ సిలబస్ బోధించాలో నిర్దిష్టమైన ప్రణాళిక ఉంటుందని అన్నారు. చిన్నారుల మానసిక పరిపక్వత కోసం ప్రత్యేకంగా సిలబస్ తయారు చేశామని తెలిపారు. అంగన్వాడీ టీచర్లకు నూతన సిలబస్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చామని అన్నారు. ఆటపాటలతో కూడిన అంగన్వాడీ కేంద్రాల్లో ఆరు సంవత్సరాల లో పిల్లలందరినీ చేర్పించాలని కోరారు .ఈ ప్రదర్శనశాలలో అంగన్వాడీల్లో బోధించే పరికరాలు, నెలవారీగా సిలబస్ వివరాలు, కిచెన్ గార్డెన్ ఆకట్టుకున్నాయి. అనంతరం ఈ ఏడాది పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసిన చిన్నారులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, సిడిపిఓ శ్రీమతి, ప్రాంగణం మేనేజర్ సుధారాణి, డిసిపిఓ ఫర్వీన్ పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యం

**- ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్నీ పరిరక్షించాలి.**

**- మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డీ,రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్.**

**సూర్య,రాయికల్1**

రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డీ, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ అన్నారు. జగిత్యాల నియోజక వర్గం లోని రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో అఖిల భారత కాంగ్రెస్ పిలుపు మేరకు జై బాపు,జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని మాజీమంత్రి టీ.జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అల్లిపూర్ లో స్థానిక కాంగ్రెస్ నాయకులు జీవన్ రెడ్డికి,జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ జగిత్యాల జిల్లా పరిశీలకులు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ కు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అల్లీపూర్ అంబేద్కర్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పిం చారు. భారత రాజ్యాంగ నిర్మాణ అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ ప్రతులను ప్రదర్శించారు. రక్షిద్దాం,రక్షిద్దాం రాజ్యాంగాన్ని రక్షిద్దాం అంటూ అంబేద్కర్ ఆలోచన విధానం అమలు చేద్దాం మని,రాహుల్ గాంధీ నాయకత్వం వర్తిల్లాలి,జీవన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు.వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని,జీవన్ రెడ్డి అంబేద్కర్ చిత్ర పటం పట్టుకొని రాజ్యాంగ పరిరక్షణ చేపట్టాలంటూ అంబేద్కర్ చౌరస్తా నుండి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు. హనుమాన్ ఆలయంలో పూజలు చేసి, స్వాతంత్య సమరయోధుడు సుభాష్ చంద్ర బోస్,చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్పూర్తితో దేశ స్వాతంత్ర్యానికి పునాది వేశారని,కుల మతాలకు అతీతంగా పోరాటం చేయడం తో అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన గాంధీజీ,అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని జీవన్ రెడ్డి అన్నారు.బీజేపీ కులం, మతం పేరిట ప్రజల భావోద్వేగాలు రెచ్చగొట్టి ఓట్లు దండుకుంటున్నారని,బీజేపీ చాప కింద నీరులా రాజ్యాంగాన్ని నీరుగార్చుతుందని,దేశం కోసం ప్రాణాలు అర్పించినది కాంగ్రెస్ పార్టీ కుటుంబం మాత్రమే నని,ప్రతి ఒక్కరు దేశం పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు.అహింస యుతంగా దేశ స్వాతంత్ర్యం సాధించిన గాంధీజీ




స్ఫూర్తిదాయకం అని, ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని రక్షించేందుకు కృషిచేయాలన్నారు.అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి చెందిన వ్యక్తి కాదని,అన్ని వర్గాల ప్రజల ఆరాధ్య దైవం అని,అంబేద్కర్ రాజ్యంగంలో పొందుపర్చిన నిబంధనలతోనే సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు పొందుతున్న హక్కులు,రిజర్వేషన్లు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోపి రాజిరెడ్డి, గోపి మాధవి, అత్తినేని గంగారెడ్డి,తాటిపర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి,ధర రమేష్ బాబు,మాసర్తి రమేష్, తలారి రాజేష్,వెంకట రెడ్డి,మ్యకల రమేష్,కొయ్యడి మహిపాల్,దూలురి సాయి,తంగళ్ల రమేష్,బండ శంకర్,జున్ను రాజేందర్,భేతీ పూర్ణచందర్ రెడ్డి,గొంటి మొగిలి,రాధకిషన్,బీరం రాజేష్,గుండా మధు,నల్ల స్వామి రెడ్డి, స్థానిక మండల గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో భూ సమస్యలకు పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**సూర్య ఇబ్రహీంపట్నం**




భూభారతితో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టం రాష్ట్రంలో నాలుగు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నారని జూన్లో జిల్లా కొక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరుగుతుందని ఇందులో ఇబ్రహీంపట్నం మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా మండల ప్రజల కోరిక మేరకు తీసుకుంటామని తెలిపారు. గతంలో వీఆర్ఏలు వీఆర్ఏలు తీసివేయడంతో భూ సమస్యల పరిష్కారం కాక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తాసిల్దారే భూ సమస్యలను పరిష్కరించే వారని ఇప్పుడు మళ్లీ విఆర్వోలు విఆర్ఏలు వస్తున్నందున వెనక్కి వెళ్లిపోయిన రెవెన్యూ రికార్డులు మళ్లీ వచ్చి గ్రామ స్థాయిలో రికార్డులు ప్రజలకు అందుబాటులో ఉంటాయని వీటి వలన భూ సమస్యలను పరిష్కరించవచ్చని తెలిపారు.భూభారతి చట్టం వల్ల భూముల సరిహద్దులను నిర్ణయించి మ్యాపులను కూడా వేయడం జరుగుతుందని దీనివల్ల సరిహద్దులు వెంటనే దొరుకుతాయని తెలిపారు. ముభారతి చట్టంపై వివరించారు .ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ తాసిల్దార్ ప్రసాద్ ఎంపీడీవో చంద్రశేఖర్ ఎంపీ ఓ రామకృష్ణ రాజు ఆ రైలు రేవంత్ రెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు. నూతనంగా ఎన్నికైన బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు జగిత్యాల జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకారానికి ధన్పాల్ సూర్యనారాయణ, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. జగిత్యాల జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, మాజీ జిల్లా అధ్యక్షుడు మోరపెల్లి సత్యనారాయణ రావు, పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్, నాయకులు డాక్టర్ రఘు, కన్నం అంజయ్య, వివిధ మండల శాఖ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభాగ్యులకు అండగా ఉంటా

**- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్:**

నియోజకవర్గంలోని అభాగ్యులకు అవసరమైన వేళల్లో అండగా ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం హుజురా బాద్ పట్టణ శివారులోని కేసి క్యాంప్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో 219 మందికి 62.55 లక్షల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల లోని ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి చెక్కులు అందజేసినట్లు తెలిపారు. వీణవంకలో 53 మంది, హుజురాబాద్ టౌన్ లో 35 మంది, హుజురాబాద్ రూరల్ లో 38 మంది, జమ్మికుంట రూరల్ లో 26 మంది, జమ్మికుంట టౌన్ లో 20 మంది, కమలాపూర్ లో 47 మంది లబ్ధిదారులకు వీటిని అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఆధార్ తరహాలో రైతులకు 'భూధార్'

## - పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం
## - భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ
## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య-గోదావరిఖని:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ తరహాలో భవిష్యత్‌లో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకువచ్చేందుకు ఆలోచనలో ఉన్నట్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఈ మేరకు గురువారం ఇక్కడి ఎన్టీపీసీ మిలీనియం హాల్ లో భూ భారతి చట్టం పై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం-2025 పై రైతులకు అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 28 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, ఇప్పుడు ఆ అవసరం లేదని చెప్పుకొచ్చారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని, రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఎవరు.. ఎన్ని రోజులలో పరిష్కరించాలి.. అది పరిష్కారం కాకుంటే ఎలా అప్పీల్ కు వెళ్లాలని అనే దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు ప్రభుత్వం విడుదల చేసిందని, సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలను అప్పగించిందని తెలిపారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని, పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, రూ.100 అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని కలెక్టర్ చెప్పారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని, కొనుగోలు, దానం తనకా బదిలీ బాగాల పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూ భారతి



చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలిపారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని, భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు పెద్దపల్లి జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యుటేషన్ కోసం రూ.2500 ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య , రామగుండం తహసిల్దార్ ఈశ్వర్, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రేవంత్ రెడ్డిది ఫెయిల్యూర్ గవర్నమెంట్

### - బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కరీంనగర్ దూబాల శ్రీనివాస్

**సూర్య గన్నేరువరం**
కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను నట్టేట మోసం చేసిందని, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ది ఫెయిల్యూర్ గవర్నమెంట్ అని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ ఘాటుగా విమర్శించారు. గురువారం రోజున గన్నేరువరం మండలం బిజెపి శాఖ అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో నాయకుల, కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గన్నేరువరం మండలంలో బిజెపి ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని, ఆ దిశలో మండల, గ్రామ, పోలింగ్ బూత్ స్థాయి నియామకాల ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల దృష్టిఉంచుకొని పార్టీని మరింత పటిష్టం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి విలాసాగరం రామచంద్రం బద్దం అనంతరెడ్డి చంద్రయ్య బలరాం రెడ్డి అటికం రామచంద్రం బండి తిరుపతి గట్టు కిషన్ బుర్ర సత్తయ్య బోయిన మల్లయ్య లక్ష్యం పతి కుర్ర హరీష్ నందికొండ సురేందర్ రెడ్డి కాంతాల శ్రీనివాస్ రెడ్డి సాయి గణేష్ గౌతమ్ వేణు ప్రశాంత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పైన ఈగ వాలినా సహించేది లేదు

### - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి:**
నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్ష పూరితంగా ఏఐసీసీ అగ్ర నేతలైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పేర్లను ఛార్జ్ షీట్లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఈడి కార్యాలయం ముందు గురువారం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో జనాభా ప్రాతిపాదికన అందరికీ సమాన అవకాశాలు, న్యాయం జరగాలనే నినాదంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నాయకుల ఆధ్వర్యంలో బిసి కులగణన చేసి దాన్ని అమలు చేయడం జరిగిందని తెలిపారు. దీని వల్ల రానున్న గుజరాత్ రాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ ఆదరణ పెరుగుతుందో అని కేంద్రంలో ఉన్న బీజేపీ నాయకులు కుట్ర పూరితంగా కాంగ్రెస్ పార్టీనీ బలహీన పర్చాలనే ఉద్దేశంలో ఇలాంటి చర్యలకు పాల్పడటం జరుగుతు ఒదని, దాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ, రాహుల్ గాంధి ల పైన ఈగ వాలినా యావత్తు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుండి పోరాడతారని దిన్ని బీజేపీ నాయకులు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

## ఇప్పటివరకు వడ్లు కోనుగోలు ప్రారంభం చేయడం లేదు

**సూర్య - కథలాపూర్**



మండలంలో వరి కోతలు ముగుస్తున్న ఇప్పటివరకు గ్రామాల్లోని కోనుగోలు కేంద్రాలలో ఒక క్వింటాల వడ్లు తూకం చేయలేదని బిజెపి మండల నాయకుడు గడ్డం జీవన్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వరి కోనుగోలు కేంద్రాలను అట్టహాసంగా ప్రారంభించారు కానీ ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. తేమ శాతం 13 ,14 కు తక్కువ శాతంకు పడిపోయి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని, వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## సిపిఎస్ ను రద్దు చేయాలి

### - పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

**సూర్య మల్యాల**



ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి కోరారు మల్యాల మండలం రాజారాం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండపలకల నర్సింగ రావు పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిలుగా హాజరై వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని వారి కోరా రు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సింగ రావు గారు 41 సంవత్సరాలు సుదీర్ఘ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకుబంగారు బాటలు వేశారని ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తన వంతు కృషి చేశారని అన్నారు నర్సింగ్ రావు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జయ సింహ రావు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాజ గోవింద్ రెడ్డి పి ఆర్ టి యు టి ఎస్ బాధ్యులు ఏవియన్ రాజు మల్లారెడ్డి వేణుగోపాలరావు జమీల్ మహేష్ భూపతి రావు విష్ణువర్ధన్ రెడ్డి కిషోర్ ప్రశాంత్ రెడ్డి రాజేందర్ రావు విజయ్ వెంకటరమణ దుబ్బయ్య సత్యనారాయణరావు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## వరి కోనుగోలు కేంద్రాలు ప్రారంభం


**సూర్య - కథలాపూర్**



మండలంలోని పలు గ్రామాల్లో ఐకెపి ఆద్వర్యంలో వరి కోనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి ప్రారంభించారు. మండలంలోని తక్కళ్లపల్లి, బొమ్మేన, గంబీర్ పూర్, తాండ్రియాల, అంబారీ పేట, పోతారం గ్రామాల్లో ప్రారంభించి మాట్లాడారు. రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఐకెపి సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఐకెపి ఎ పి ఎం నరహరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష- హరి ప్రసాద్, వెగ్యరపు శ్రీహరి, కారపు గంగాధర్, ఐకెపి సి సి లు తెడ్డు అంజయ్య, విజయ లక్ష్మి, సిబ్బంది నక్క రోషన్, బొడ్డు స్వప్న, బొడ్డు రవి, ఇట్టేడి చిన మల్లయ్య , ఏలేటి వెంకట్ రెడ్డి,రైతులు ఉన్నారు.

## చెక్కుల పంపిణీలో ముందున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**సూర్య, హుజురాబాద్**
పేద, మధ్య తరగతి కుటుంబాల వారికి అనారోగ్య సమస్యలపై ఆసుపత్రి ఖర్చుల కోసం ఇచ్చే సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ఆర్థిక ప్రయోజనం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరితగతిన చెక్కులను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. నియోజకవర్గంలోని 5 మండలాలు, 2 పట్టణాలకు సంబంధించిన 183 లబ్దిదారులకు 76 లక్షల విలువ చేసే చెక్కులను లబ్దిదారులకు ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శుభ శుక్రవారం...



ఒక వ్యక్తి మరణించిన దినాన్ని ఎవరు ఎందుకు మంచి దినం అంటారు? ఒక తల్లి తన కుమారుడిని కోల్పోయిన రోజును ఎందుకు మంచి రోజులు అంటారు? ప్రజలందరూ చూస్తుండగానే ఏ నేరం చేయని వ్యక్తిని సిలువపై మరణశిక్ష విధించిన రోజు ఎలా శుభ దినం అవుతుంది? తన స్నేహితుడు చనిపోయిన రోజు ఎలా శుభదినం అవుతున్నది.? తన గురువు మరణ దినం ఎలా శుభదినముగా పరిగణింపబడుచున్నది? ఆలోచించాల్సిన విషయం.

దేవుడు సృష్టిని ఎంతో ప్రేమతో నిర్మించాడు దానిలో మానవుని కి ప్రత్యేక స్థానం. నిత్య సహవాసము దేవునితో ఉండేది ఈ సహవాసము ప్రేమ సంతోషం మానవునికి దేవుని ద్వారా నిత్యముండేవి. వీటిని చూడలేని సాతాను మానవునికి దేవునికి మధ్య వైరాన్ని సృష్టించి పాపాన్ని పెంచి పోషించాడు. దాని ద్వారా దేవునికి మానవునికి మధ్య అగాదం ఏర్పడింది. ఈ అగాధాన్ని సరి చేయడానికి మరలా దేవుడే పూనుకొని మానవులపై ప్రేమతో తనను తాను రిక్తునిగా చేసుకుని భూమిపై ఏసుక్రీస్తు నామమున అవతరించాడు.

మానవులు పాపానికి బానిసలు గా మారి పాపములోనే నిత్యం కొనసాగుచున్నారు. పాపానికి జీతం మరణం. ఈ పాపము నుండి విడిపించడానికి రక్తప్రోక్షణ అవసరం. పాపపరిహారార్థ బలి అవసరం సమాధానబలి అవసరం. రక్త ప్రోక్షణ లేకుండా విడుదల పొందడం అసాధ్యం.

" సర్వ పాప పరిహారో, రక్తప్రోక్షణం అవశ్యకం, తద్రక్తం పరబ్రహ్మేణ , పుణ్యదాన బలియాగం ".

ఆ రక్తం చిందించి మానవుని పాప పరిహార చేయటానికి ఆదివాక్యం కృపా సత్య సంపూర్ణుడై మన మధ్యకు వచ్చాడు. యోహాను 10:17-18 లో "నేను దాని మరలా తీసుకొని నట్లు నా ప్రాణం పెట్టుచున్నాను. నా అంతట నేనే దానిని పెట్టుచున్నాను." ఈ మరణము లోతు బహువేదనకరమైనది అందుకే తండ్రి నీకు సమస్తము సాధ్యం ఈ గిన్నె నా యొద్ద నుండి తొలగించు అని ప్రార్థించాడు. మార్కు 14:36. తండ్రి అయిన దేవుడు తప్ప ఆయన ప్రాణాన్ని తీసుకునే అధికారం మానవ మాత్రులకు లేదు. కావాలనుకుంటే తండ్రి, యేసును విడిపించడానికి 72,000 మంది కంటే ఎక్కువ దూతలను పంపగలడు. మత్తయి 26:53. ఆయన పరిస్థితిలకు లొంగి మరణించిన వాడు కాదు. నోరులేని పశువును మెడకు తాడు కట్టి బలి ఇచ్చినట్టు కాదు ఆయన తన ప్రాణాన్ని కోల్పోలేదు. మనకోసమే ఇచ్చేశాడు. అలిసి సొమసిలి శ్రమ వల్ల నీరసించిపోయి ప్రాణం పోలేదు. ఆయన గట్టిగా కేక వేస్తే గొలుగోత స్థలం దద్దరిల్లింది ఆయన ప్రాణం పై ఆయనకు ఇంకా అధికారం ఉంది. ప్రవచనాల నెరవేర్పు జరుగుచున్నది. "చేదు చిరకను త్రాగనిచ్చిరి". "సమాప్తమైనదని"(యోహాను 19:28). యేసు ఎరిగి మరణానికి ముందు మంచి జ్ఞాపకశక్తి ఉంది. సమస్తమైన సమాప్తమైనదని తలవంచి తన ఆత్మను అప్పగించాడు. తండ్రి ఎదుట తలవంచి వినయముతో నెమ్మదిగా తండ్రి తనకు అప్పగించిన బాధ్యతను ముగించారు (లూకా 23:46).

యేసు మరణించగానే దేవాలయపు తెరచినిగినది గొప్ప భూకంపం రావడం చీకటి కమ్మడం సమాధులు తెరవడం వాటిని చూచిన శతాధిపతి "ఈయన నిజముగా దేవుని కుమారుడని" సాక్ష్యం ఇచ్చారు. ఆయన ఆకారమందు మనుషుడిగా కనబడే మరణం పొందనంతగా అనగా శిలువ మరణం పొందినంతగా విధేయత చూపినవాడై తన్నుతాను తగ్గించుకొనెను చిలిపి రెండు ఎనిమిది ఆయన మానవ పాప బంధకాలను తొలగించారు "జగదుత్పత్తి మొదలుకొని వధింపబడియున్న గొర్రె పిల్ల" (ప్రకటన 13:8). ఇది లోకములో అన్ని మరణాల లాంటి మరణం కాదు. శతాబ్దాలుగా ఈ మరణమును గురించి ప్రవచనాలు ఉన్నవి. "ఈ మరణం బహు అద్భుతం".

## క్రీస్తు శిలువపై పలికిన ఏడు మాటలు

1. "తండ్రీ, వీరు ఏమి చేయుచున్నారో వీరికి తెలియదు కనుక వీరిని క్షమించుముబీ." (లూకా 23:34)

ఇది క్రీస్తు మానవాళిపై చూపిన అనంతమైన క్షమాశక్తికి ఉదాహరణ. ఇది యెషయా 53:12 ప్రవచనానికి నెరవేరుగా ఉంటుంది %-% "... అతడు అనేకుల పాపమును మోసికొని... వారికై విన్నపము చేసెను." శత్రువులను క్షమించే దేవుని స్వభావాన్ని ఇది ప్రతిబింబిస్తుంది.

2. "నేడు నీవు నాతో కూడ పరదైసులో వుండుదువు." (లూకా 23:43)

ఇది విశ్వాసం ద్వారా రక్షణ దొరకుతుందని చూపిస్తుంది. దొంగ చేసిన పశ్చాత్తాపం, ఆయనపై ఉంచిన విశ్వాసం దేవుని కృపను కలిగించాయి. ఇది ఎఫెసీయులు 2:8-9 సూత్రాన్ని ఆచరణలో చూపుతుంది %-% రక్షణ అనేది కృప ద్వారా, విశ్వాసంతో కలుగుతుంది అని.

3. "అమ్మా! ఇదిగో నీ కుమారుడు... ఇదిగో నీ తల్లి." (యోహాను 19:26-27)

ఈ మాట క్రీస్తు యొక్క మానవతా భావాన్ని, కుటుంబ బాధ్యతలను గుర్తు చేస్తుంది. యోహాను 19లో ఇది క్రీస్తు శిష్యుని మీద అతని ప్రేమను, బాధ్యతను చూపిస్తుంది. ఇది కూడా దేవుని కుటుంబ సంబంధాల బలాన్ని తెలియజేస్తుంది.

4. "నా దేవా, నా దేవా, నన్నెందుకు చేయి విడిచితివి?" (మత్తయి 27:46)

ఇది కీర్తనలు 22:1లోని వాక్యం. క్రీస్తు తన తండ్రి నుండి విడిపోవడాన్ని అనుభవించినప్పటికీ, అది తాత్కాలికంగా రక్షణయొక్క ఉద్దేశ్యంతో జరిగింది. ఇది మన పాపాలకు ప్రతికారం తీసుకోవడానికి జరిగిన ఆధ్యాత్మిక వేదనను సూచిస్తుంది.

5. "నేను దప్పిగొను చున్నాను." (యోహాను 19:28)

ఇది క్రీస్తు యొక్క మానవ స్వభావాన్ని, మరియు కీర్తనలు 69:21 ప్రవచనాన్ని నెరవేర్చే విధంగా ఉంది. ఇది ఆయన శారీరక బాధను తెలియజేస్తూనే, ఆయన సర్వమానవుల పట్ల ఉన్న ఐక్యతను సూచిస్తుంది.

6. "సమాప్త మాయెను" (యోహాను 19:30)

గ్రీకు పదం "కొ??వస్తు?" (టెటెలెస్టై) పూర్తి చేయుటను సూచించే పదంగా ఉపయోగించబడేది. ఇది విమోచన కార్యం పూర్తయిందని, పాపానికి పూర్తిగా పరిహారం చెల్లించబడిందని ప్రకటిస్తుంది.

7. "తండ్రీ, నా ఆత్మను నీ చేతులకు అప్పగించుచున్నాను." (లూకా 23:46)

ఇది కీర్తనలు 31:5లోని ప్రార్థన, దేవుని పట్ల పూర్తిగా భరోసా చూపిన వ్యక్తీకరణ. ఇది క్రీస్తు మరణానికి ఆత్మ సమర్పణగా ఉంది %-% గౌరవవంతమైన, శాంతియుత ముగింపు.

## ముగింపు:

సిలువ వేయుటకు బాధ్యులైన వారిని కనికరించుమని వేడుకొనుట. యేసుక్రీస్తు ఇరువురి దొంగల మధ్య నిండితుడిగా అపహసింపబడి, గాయపరచబడి, యేసు దుఃఖం, బాధ, ఒత్తిడికి లోనైన సమయంలోను కూడా సిలువపై - సిలువ వేయుటకు బాధ్యులైన వారిని క్షమించుమని తండ్రియైన దేవుణ్ని ప్రాధేయపడుతున్నాడు. ఇక్కడ యేసు దేవా శాస్త్ర విలువలను మరిచిపోకుండా దైవత్వాన్ని ప్రదర్శిస్తున్నాడు. అంతేకాకుండా సామాజిక బాధ్యతనూ తెలియపరుస్తున్నారు. వారిని క్షమించుమని ఆ సిలువలో బాధ, వేదనలలో తన శత్రువులపై ప్రేమచే, కనికారం చూపుమని తండ్రిని ప్రార్థించాడు. క్షమా గుణం కలిగి, ఇతరులను క్షమిస్తూ జీవితం ముందుకు సాగుట క్రైస్తవ నీతిసూత్రం.

**ప్రభు సేవలో**
**రెవరెండ్ డి.ఆనందం**
**ఫస్టరేట్ ఛైర్మన్**
**సి.ఎస్. ఐ.వెస్లీ చర్చ్.కోరుట్ల**

## కార్పొరేట్ పాఠశాలల మోసాలను అరికట్టాలి

### - ఏఐఎస్ఎఫ్

**సూర్య, హుజురాబాద్**




ప్రజల బలహీనతలను, అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని మోసం చేస్తున్న కార్పొరేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారావు వెంకటేష్ అన్నారు. గురువారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణం లోని శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికా ులను కోరారు. హుజురాబాద్ పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య, ఏకశిల, పలు కార్పొరేట్ పాఠశాలల్లో 2023 - 24 విద్యా సంవత్సరం ముగియక ముందే 2025 - 26 విద్యా సంవత్సరం అడ్మిషన్లు చేస్తున్నారని, పిఆర్ఓ లను పెట్టుకొని ప్రచారం నిర్వహిస్తున్నారని అన్నారు. శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పొందా లని, గ్రామాల్లో తిరుగుతూ పాఠశాలలో చేరకముందే ఫీజు వసూలు చేస్తు రసీదు ఇవ్వకుండా తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. దీనిపై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. మరికొన్ని పాఠశాలలు పెద్ద పెద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని, ఇవన్నీ జరుగుతున్న మండల విద్యాశాఖ అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ముందస్తు అడ్మిషన్లు చేస్తూ విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని, ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. శ్రీ చైతన్య పాఠశాలకు సరైన గ్రౌండ్, ఇరుకు గదుల్లో పాఠాలు బోధిస్తున్నారని, ఇది ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకం గా ఉందని అన్నారు. వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో మండల విద్యాశాఖ కార్యాలయం ముట్టడిస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాము యాదవ్, ఉపాధ్యక్షులు కనకం సాగర్, కోశాధికారి విష్ణు, నాయకులు సందీప్, రాహుల్, మణి పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వాలు పంపిణీ

**సూర్య, హుజురాబాద్**

తెలుగుదేశం పార్టీ సభ్యత కార్డుల పంపిణీ కార్యక్రమం గురువారం హుజురాబాద్ పట్టణంలో టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆడక్ కమిటీ సభ్యులు పర్లపల్లి రవీందర్, ఎస్కె ఫయాజ్, మండల అధ్యక్షుడు లింగారావు, పట్టణ అధ్యక్షులు రామగిరి అంకూస్, ఆడెపు రవీందర్, బత్తిని సంజీవ్, మాడిశెట్టి అశోక్, కామెని రాజేశం, జూపాక మల్ రెడ్డి, కాట్రపల్లి రమేష్, ప్రతాప రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో నెంబర్ వన్ గా దూసుకెళ్తున్న ఎస్ మొబైల్ స్టోర్

### - ఘనంగా VIVO V50వ మొబైల్ ప్రారంభం

**సూర్య, కరీంనగర్ టౌన్**




కరీంనగర్ పట్టణంలో కొత్త ఆఫర్లతో ఎస్ మొబైల్ స్టోర్ పట్టణంలో నెంబర్ వన్ గా దూసుకెళ్తుంది. పట్టణంలోని టూ టౌన్ ఏరియాలోని ఎస్ మొబైల్ స్టోర్ లో భారతదేశపు నెంబర్ వన్ గా నిలిచిన వివో కంపెనీ లోని కొత్త మోడల్ అయిన సరికొత్త టెక్నాలజీతో వివో వి50ఈ మొబైల్ ను గురువారం వివో మేనేజర్ కే.భాస్కర్ ఎస్.వికాస్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఎస్ మొబైల్ షాప్ యాజమాన్యం పులి ప్రవీణ్ గౌడ్, వివో వివిఎ షాబాజ్ ఖాన్ లు మాట్లాడుతూ ముప్పైవేల తక్కువ ధరతో మొదటిసారి ఐపి68, ఐపి69 వాటర్ ప్రూఫ్ టెక్నాలజీ, సోనీ ఐమాక్స్ కెమెరా ఇలా ఎన్నో ఫ్యూచర్లు ఉన్నాయని వారు తెలిపారు. అంతేకాకుండా వివో వి50ఈ మొబైల్ కొన్న ప్రతి కస్టమర్ కి అద్భుతమైన ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని, ఇలాంటి గొప్ప అవకాశాన్ని కస్టమర్లు సద్వినియం చేసుకోవాలని కోరారు.అలాగే మా ఎస్ మొబైల్ స్టోర్ లో ప్రతి కస్టమర్ కి ఇలా ప్రత్యేకమైన ఆఫర్ లు ఇస్తూ కస్టమర్ల మన్నలు పొందుతున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూషన్ సయ్యద్ యాసిన్, ఎన్.నరేష్ కుమార్, పాల్గొన్నారు.

## రేపు హుజురాబాద్ లో స్వచ్ఛ ఎగ్జిబిషన్

### - కమిషనర్ సమ్మయ్య

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 19వ తేది శనివారం హుజురాబాద్ పట్టణం లోని సాయి రూప గార్డెన్ లో పర్యావరణ పరిరక్షణ, తడి చెత్త, పొడి చెత్త సేకరణ పై స్వచ్ఛ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసినట్లు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే తొలిసారిగా పర్యావరణం పై ఎగ్జిబిషన్ లో విద్యార్థులతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు, జమ్మికుంట కెవికె శాస్త్రవేత్తలు ఇందులో తమ ఎగ్జిబిట్లను ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ కు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిడిఎంఏ శ్రీదేవి, అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు తో పాటు పలువురు అతిథులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఎగ్జిబిషన్ ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# తేనెటీగల పెంపకంతో రైతులకు అదనపు ఆదాయం

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో ఎస్ఆర్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు రైతులకు అదనపు తేనెటీగల పెంపకం, వ్యవసాయాధారిత పరిశ్రమ, రైతుల అదనపు ఆదాయం కోసం తేనెటీగల పెంపకాన్ని చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాథోడ్ లాల్ రైతులతో మాట్లాడుతూ.... తేనెటీగలు పూలలో మకరందాన్ని తేనెగా మార్చి, తేనెపట్టు అరలలో దానిని నిల్వ చేసుకుంటాయని, తేనెకు దాని ఉత్పత్తులకు మార్కెట్ లో గిరాకీ పెరుగుతుండటంతో తేనెటీగల పెంపకం లాభసాటి పరిశ్రమగా మారిందని తెలిపారు.



తేనెటీగల పెంపకం నుండి లభించే విలువైన ఉత్పత్తులలో తేనె, మైనము ప్రధానమైనవని, తేనెటీగల పెంపకానికి కొద్దిపాటి పెట్టుబడి, వనరులు, సమయం సరిపోతుందని, తేనెటీగల పెంపకానికి, మైనం తయారీకి వ్యవసాయ పరంగా కొద్దిపాటి స్థలం సరిపోతుందని, కొద్దిపాటి వనరులు తేనెటీగల పెంపకానికి సరిపోతాయని పేర్కొన్నారు. పొద్దు తిరుగుడు తో పాటు, వివిధ రకాల పంటలలో, పండ్ల మొక్కలు, పూల మొక్కలు, ఉల్లి మొక్కలు, జామ చెట్లు వివిధ రకాలైన పూల చెట్లతో అధిక దిగుబడికి తేనెటీగల పెంపకం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ విద్యార్థులకు జమ్మికుంట కెవికె డాక్టర్ మహేష్, విష్ణువర్ధన్ వారు కూడా విద్యార్థులకు ట్రైనింగ్ సమయంలో ఎంతగానో సహకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భూపాల్ రాజ్, జి. శ్రీకర్ రెడ్డి, కో ఆర్డినేటర్, ఆర్‌వి దబ్ల్యుఈపి, విద్యార్థులు పంజా, ఉదయ భాను, డి. లక్ష్మీప్రసన్న, పి. అమూల్య, వాణి, అక్షిత, ఊర్మిళ దేవి, శ్రావణి రాథోడ్, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైస్ మిల్లులో పనిచేస్తున్న వలస కూలీ నుంచి గంజాయి స్వాధీనం

**సూర్య, గంగాధర**



గంగాధర మండలం గట్టుబుత్కూర్ గ్రామంలో ఉన్న రైస్ మిల్లులో పనిచేస్తున్న ఇతర రాష్ట్రానికి చెందిన వలస కూలీ నుండి గురువారం గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. బీహార్ రాష్ట్రానికి చెందిన ముకేశ్ అనే వ్యక్తి వద్ద గంజాయి కలిగి ఉన్నాడని సమాచారం తెలుసుకున్నట్లు తెలిపారు. నిందితుని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 68 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## క్రమశిక్షణ,ఏకాగ్రతతో చదివితే ఉన్నత లక్ష్యాలను సాధిస్తారు

**సూర్య,చొప్పదండి**



విద్యార్థులు ఏకాగ్రత, క్రమశిక్షణ తో చదివితే ఉన్నత లక్ష్యాలను సాధిస్తారని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు. చొప్పదండి పట్టణంలోని ఆకాష్ పబ్లిక్ స్కూల్లో కరస్పాండెంట్ ప్రిన్సిపల్ ఓద్నాల స్వప్న అధ్యక్షతన నిర్వహించిన పాఠశాల ద్వితీయ వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి క్షేత్రస్థాయిలోనే ఏకాగ్రతతో విద్యాభ్యాసం కొనసాగిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు. ప్రాథమిక దశ విద్యార్థికి కీలకమైనదని ఒక ఇంటి నిర్మాణానికి పునాది ఎలాంటిదో ఈ ప్రాథమిక దశ కూడా విద్యార్థి జీవితానికి అలాంటి దని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. సామాజిక సేవ దృక్పథాన్ని కూడా అలవర్చుకోవాలని సూచించారు ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.చిన్నారులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలు సాంప్రదాయబద్ధంగా సంస్కృతికి నిలువుటద్దంగా నిలిచాయి.అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎలిగేటి సంజీవ్ పొన్నాల మహేందర్ ఓద్నాల నవీన్ కుమార్ పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య, బోయినపల్లి**

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు బోయినపల్లి మండలం దుండ్రాపల్లి, కోరేం, మల్కాపూర్, తడగొండ, రత్నంపేట, దేశాయిపల్లి, మన్వాడ, మల్లాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, మార్కెట్ కమిటీ పాలకవర్గం, మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు , మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాలకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు కృతజ్ఞతలు

### - దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు

**సూర్య, ఇల్లందకుంట**



అపర అయోధ్య - అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఈనెల 4 నుండి 16 వరకు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించామని, 13 రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాల్లో వేల మంది భక్తులు స్వామివార్లను దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావడం సంతోషమని, ఈ 13 రోజుల ఉత్సవాల్లో భాగంగా కళ్యాణం రోజు, పెద్ద వ్రతం రోజు కలుపుకొని సుమారు లక్ష మంది భక్తులు స్వామి వారి దర్శనానికి హాజరు కావడం జరిగిందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవదాయ శాఖ, ధర్మకర్తల మండలి తరపున అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. ధర్మకర్తల మండలి, దేవస్థాన అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించామని చెప్పడానికి సంతోషిస్తున్నామన్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని అలాగే కార్యనిర్వాహణాధికారి, ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బందికి, వివిధ ప్రభుత్వ శాఖలు పోలీస్ , రెవెన్యూ, మున్సిపల్ , హెల్త్ డిపార్ట్మెంట్, ఆర్. డబ్ల్యు.ఎస్, ఆర్.అండ్.బి, పంచాయతీరాజ్, పారిశుద్ధ కార్మికులు విద్యుత్ శాఖ, మంచినీరు సప్లై, ఫైర్ సిబ్బంది, మజ్జిగ పంపిణీ చేసిన వారు, సేవా సమితి మహిళలకు, ప్రతి ప్రభుత్వ విభాగాల వారికి, తమ యొక్క సిబ్బందితో భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా ఉత్సవాలను విజయవంతం చేయడానికి ప్రత్యేకంగా సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, మండల ప్రజలకు, దేవస్థానం యొక్క అధికారులు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కృప ఉండాలని ఈ యొక్క కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసిన భగవత్ భక్తులకు, మా ధర్మకర్తల మండలికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేశ్వర్, రవికిరణ్,గోపాల్ రెడ్డి , మల్లేష్, కిషన్ రెడ్డి, లావణ్య శ్రీనివాస్ ,చిరంజీవి, రామ్ రెడ్డి, నాగరాజు, మధుకర్ రెడ్డి, నారాయణ రెడ్డి,రాజేందర్, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## 19న భూ భారతిపై సదస్సు

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 19వ తేది శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ తహశీల్దార్ కే. కనుకయ్య తెలిపారు. మండలంలోని రైతులు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు.

## బయో మైనింగ్, డ్రై రిసోర్స్ కలెక్షన్స్ సెంటర్ ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**సూర్య, కోరుట్ల టౌన్:**

పట్టణం శివారులోని కల్లూరు రోడ్ లో గల డంపింగ్ యార్డ్ లో నిర్వహిస్తున్న బయోమైనింగ్, డిఆర్సిసి డ్రై రిసోర్స్ కలెక్షన్స్ సెంటర్ ను మున్సిపల్ కమిషనర్ అల్లె మారుతి ప్రసాద్ బుధవారం పరిశీలించారు. బయో మైనింగ్ జరుగుతున్న విధానాన్ని తెలుసుకొని వారికి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మహేష్ బయో మైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నియామకం

**సూర్య కొత్తపల్లి**



ఆల్ ఇండియా రెడ్డి సంఘం కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జిగా చింతల శ్రీనివాస్ రెడ్డి నియమిస్తూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బి రెడ్డి కర్ణాకర్ రెడ్డి గౌరవ అధ్యక్షులు జుల రవీందర్ రెడ్డి తరపున జారీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి సంఘం సమస్యల మీద నిరంతరం పనిచేయాలని తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తల్లిదండ్రులకు సన్మానం

**సూర్య కొత్తపల్లి.......**



కరీంనగర్లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(% జదీూఃు%)లో చదువుతున్న టువంటి 100% తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశానికి హాజరైనటువంటి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను సెయింట్ జార్జ్ నిర్ నోస్ బ్లాక్- %జదీూఃు% విద్యానగర్ వేదికగా వారికి సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్.ఆర్.ఆర్ కళాశాల,కరీంనగర్ డా. ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ ఈ కాలంలో విద్యార్థుల యొక్క చదువు మరియు వారి సర్వతోముఖాభివృద్ధి గురించి ఆలోచిస్తూ విలువైనటువంటి సమయాన్ని వెచ్చిస్తూ ప్రతీ %ూవీ% కి హాజరైనందుకు తల్లిదండ్రులను అభినందించారు, ఇదేవిధంగా మీ యొక్క సహకారం కొనసాగించాలని కోరారు.

## గల్ఫ్ లో వలసజీవి మనోవేదనతో బలవన్మరణం

**సూర్య, గంగాధర**



ఉన్న ఊరు వదిలి...ఉపాధి కోసం విదేశాలకు వెళ్లి.. అప్పుల ఊబిలో కోరుకొని పోయి.. అనారోగ్యానికి గురై..పని దొరకక దిక్కుతూ స్థితిలో ఓ ఉపాధి కూలీ దుబాయిలో బలవన్మరణం కు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాలు కి వెళ్తే కరీంనగర్ జిల్లా గంగాధర మండలం%శీ% గర్శకుర్తి గ్రామానికి చెందిన దూస వెంకటేశం ఉపాధి కోసం దుబాయ్ కి వెళ్తూ వస్తున్నాడు. ఈ క్రమంలో గత రెండు సంవత్సరాలనుండి నుంచి స్వగ్రామం%శీ% లో ఉండడం ఇక్కడ పనులు దొరక క పోగ కుటుంబం పోషణ కోసం అప్పులు కావడం తో దిక్కుతోచక మళ్ళీ దుబాయ్కి వెళ్ళాడు..గత ఏడాది నుండి దుబాయ్ లో కంపెనీలో కూడా పనులు లేకపోవడం, తన కుటుంబంలో కుమారుడు అనారోగ్యం పాలై వైద్యం కోసం లక్షల రూపాయల ఖర్చు కావడంతో మనో వేదన చెంది దుబాయ్ లో పని లేకపోవడం, ఓ వైపు తెచ్చిన అప్పులు భారమై మరోవైపు ఉండడంతో ఈనెల 10న దుబాయిలో రూమ్ లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులకు తెలిసినట్లు తెలిపారు ఈ క్రమంలో మృతదేహం స్వగ్రామం తీసుకురావడానికి భార్య, పిల్లలు ఎదురు చూస్తున్నారు.. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు మృతదేహాన్ని స్వగ్రామానికి తెప్పించాలని ప్రాధాయపడుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## నూతన పరిసరాలతో విద్యార్థులకు పరిజ్ఞానం

**సూర్య, హుజురాబాద్:**

విద్యార్థులు తమ పాఠశాల నుండి ఇతర ప్రాంతాలకు, పరిసరాలకు వెళ్ళినప్పుడు విద్యార్థులకు కొత్త పరిజ్ఞానం లభిస్తుందని హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్ అన్నారు. గురువారం హుజురాబాద్ జిల్లా పరిషత్ సెకండరీ బాలుర పాఠశాలలో, హుజురాబాద్ మండలం కందుగుల పాఠశాలలో ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్ లో భాగంగా హుజురాబాద్, ఇప్పల నర్సింగాపూర్, కాట్రపల్లి, ఇందిరా నగర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు, బాలుర పాఠశాలకు, రంగాపూర్, పోతిరెడ్డిపేట పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలలోని విద్యార్థులు ఒక దగ్గర చేరి ఆటపాటలతో కొత్త పరిజ్ఞానాన్ని నేర్చుకున్నారు. పల్లె ప్రకృతి వనం, ఏఐ, జన్యా, సైన్స్ ల్యాబ్, కిచెన్ గార్డెన్ లను పరిశీలన చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.



# ప్రతి రైతుకు 11 నెంబర్ల తో యూనిక్ కోడ్ కేటాయించాలని కేంద్రం నిర్ణయం

## - వ్యవసాయ రంగాన్ని డిజిటలైజ్ చేయడానికి ప్రణాళిక

సూర్య, సెంటినరీ కాలనీ

రామగిరి మండలం రత్నాపూర్ రైతువేదికలో సహాయ వ్యవసాయ సంచాలకులు (టెక్నికల్ ) కాంతారావు ఆధ్వర్యంలో ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు గుర్తి%శీ%పు కార్డు) లకు సంబంధించి మంథని డివిజన్ లోని మండల వ్యవసాయ అధికారులకు, వ్యవసాయ విస్తరణ అధికారులకు గురువారం శిక్షణ ఇవ్వడం జరిగింది. మంథని సహాయ వ్యవసాయ సంచాలకులు అంజని, పెద్దపల్లి వ్యవసాయ అధికారి (టెక్నికల్) జ్యోతిర్మాయ్ మాట్లాడుతూ.. ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరుని కి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనిక్ కోడ్ ) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుంది. భూమి ఉన్న



ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నిర్వహించబడుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యజమాన్య వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐ.డి ని కేటాయించడం జరుగుతుంది. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదు కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుంది. పిఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ సంబం ధించిన పథకాలు అయిన రైతు భరోసా , రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ కొరకు రైతులు సంబంధించిన వ్యవసాయ విస్తరణఅధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు చిందం శ్రీకాంత్ (రామగిరి),గిరి రామకృష్ణ (కమాన్ పూర్),అనూష (ముత్తారం), నవ్య (మంథని) తో పాటు 14 మంది వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు .

# సన్నవడ్లకు బోనస్ తో రైతుల్లో సంబరం

## - వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండలం బుధవారం పేట (రామయ్యపల్లి) లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఫ్యాక్స్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు వైస్ చైర్మన్ ఎలువక కొమరయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రొడ్డ బాపన్న కలిసి తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్కకొమురయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలు మేరకు వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగిందని, రైతును రాజుగా చూసేందుకు తమ ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ లాంటి తదితర పథకాలను అమలు చేసి రైతుల్లో భరోసా నింపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుద్దార్థి బుచ్చయ్య, దేవునూరి రజిత శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మొగిలి నరేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు బావు రాయమల్లు, కత్తెరసాల, దేవునూరి రాజేష్ శంకేసి మల్లయ్య, రాజయ్య, బావు సది, కాటిపల్లి శంకర్, ఎదునూరి గట్టయ్య, లింగన్నపేట శంకరయ్య, కన్నూరి శ్రావణ్,వివేక్,గట్టయ్య, సంతోష్, కొత్త శీను, కర్ణాకర్ శ్రీను,రాయమల్లు గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు, హమాలీలు,తదితరులు పాల్గొన్నారు.

# సి సి రోడ్ల నిర్మాణ శిలాఫలకం ధ్వంసం.

## - ధ్వంసం చేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులు.

సూర్య, చిగురుమామిడి



చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం కొరకు శిలా పలకమును ప్రాథమిక ఉన్నంత పాఠశాల ముందు ఏర్పాటు చేయగా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి సొంత గ్రామంలో ఇటీవల సీసీ రోడ్ల నిర్మాణం నిమిత్తం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వేసిన శిలా ఫలకాన్ని బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు.సమాచారం తెలుసుకున్న చిగురుమామిడి ఎస్ఐ సందబోయిన శ్రీనివాస్ శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన సంఘటనపై పూర్తి వివరాలు ఆరా తీస్తున్నారు.శిలాఫలకాన్ని ధ్వంసం చేసే అవసరం ఎవరికీ ఉంది,ఇది ఆకతాయిల పన,లేదా ఎవరైనా కావాలనే చేశారనే దానిపై పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్టు తెలిసింది. శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిని పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పోలీసులను కోరుతున్నారు.ధ్వంసమైన శిలాఫలకం హుస్నాబాద్ టు కరీంనగర్ ప్రధాన రహదారిపై గల ప్రభుత్వ పాఠశాల ముందు ఉన్న శిలాఫలకాన్ని ధ్వంసం చేయడంపై సర్వత్ర చర్చానిశయంగా మారింది.

# ఉమ్మడి ఆస్తి ఐకెపికి తాత్కాలికంగా కేటాయించాం

సూర్య, సెంటినరీ కాలనీ

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని కేశవ ఇండస్ట్రీస్ కు సంబంధించిన భూమిని తాము కొనుగోలు చేశామని దీనిని తాత్కాలికంగా ఐకెపి వరి ధాన్యం కొనుగోలుకు కేటాయించామని యజమానులు రావికంటి సతీష్ కుమార్, గర్రెపల్లి రమేష్ లు తెలిపారు. తేదీ 17-04-25 రోజున సూర్య దిన పత్రికలో ప్రచురితమైన కలవచర్ల గ్రామంలోని ఐకెపి వడ్ల కొనుగోలు సంబంధించిన స్థలం కేటాయింపు విషయం ఏమనగా కేశవ ఇండస్ట్రీస్ సంబంధించిన స్థలాన్ని తమ ఒకరి ఆస్తిగా ప్రచారం చేసుకున్నారని అన్నారు. కానీ ఆ స్థలం కేశవ ఇండస్ట్రీస్ యాజమాన్య హక్కులు కలిగిన తమతోపాటు రేండ్ల. శారద -కుమారస్వామి లు కూడా భాగస్వామిలని వారు తెలిపారు. ఈ భూమిని రైతులు ఏలాంటి ఇబ్బంది కలుగకుడదని కల్వచర్ల గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధుల కోరిక మేరకు ఉమ్మడి ఆస్తి అయినటువంటి స్థలాన్ని తాత్కాలికంగా కొనుగోలు కేంద్రం నిర్వహించుకోవడానికి ఒప్పుకోవడం జరిగిందని వారు తెలిపారు.

# కనగర్తి న్యాయ విజ్ఞాన సదస్సు

## - గ్రామాల్లో నేరాల నియంత్రణకు కమిటీల ఏర్పాటు.

## - జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్

సూర్య, ఓదెల/ కోనరావుపేట




నేరాల నియంత్రణకు గ్రామకమిటీల ఏర్పాటుతో నేరాల నియంత్రణ చేయడానికి ఏర్పాటు చేస్తున్నామని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాసంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ అన్నారు. కోనరావుపేట మండలం కనగర్తిలో మానేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం న్యాయ విజ్ఞానసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి కేసుల్లో ఇరుక్కోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఒక్కసారి కేసులో ఇరుక్కుంటే ఎప్పటికీ కోర్టు చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గ్రామాల్లో బాల్యవివాహాలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాల్యవివాహాలతో చేసుకున్నవారికి ఆరోగ్యసమస్యలతోపాటు, చేయించినవారికి, ప్రోత్సహించిన వారికి రెండేళ్లవరకు జైలు శిక్ష, జరిమానా ఉంటుందన్నారు. గ్రామాల్లో నేరనియంత్రణ కోసం అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో కమిటీలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాస్ రావు, న్యాయవాదులు విజయ్, గుర్రం ఆంజనేయులు, బదే క్రాంతికుమార్, సింగిల్ విండో వైస్ చైర్మన్ భూంరెడ్డి, కార్యదర్శి కవితారెడ్డి,మాజీ సర్పంచ్ బాపురెడ్డి, ఉపసర్పంచ్ దేవరాజు, రెడ్డి సంఘం అధ్యక్షుడు ఎల్ల రాంరెడ్డి.ప్రజలు. మహిళలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.

సూర్య, యైటింక్లైన్ కాలనీ



చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆర్యవైశ్య మహాసభ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు నలమాచు ప్రభాకర్ పేర్కొన్నారు స్థానిక గురువారం సంతలో ఆర్యవైశ్య మహాసభ 8 ఇంక్లైన్ కాలనీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన చలివేంద్రమును ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని సంఘ సభ్యులు చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు ముందుకు రావడం అభినందనీయం మజ్జిగను సైతం పంపిణీ చేయడం సంతోషదాయకం అన్నారు భవిష్యత్తులో సైతం మరిన్ని స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అనంతుల రాజు హేమలత మంథని సెంటినరీ కాలనీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ రావికంటి గుండయ్య మంథని ఉపాధ్యక్షులు నాగరాజు సంఘ సభ్యులు అల్లంకి లచ్చయ్య. సుబ్బారావు తాటిపల్లి దేవయ్య చిటుమల రాజేందర్ పైడసతీష్ గుండఅశోక్ చిట్టు మల్ల అభిషేక్ అయితే సత్యనారాయణ శ్రీనివాస్ దొంతుల సురేష్ కోటి రావికంటి కిషన్ కైలాస సాంబమూర్తి రావి కంటి లక్ష్మణ సత్యసాయి సేవా సమితి సభ్యులు కిష్టయ్య మల్లయ్య లక్ష్మీనారాయణ అభిరాము మంజుల రజిత లలిత పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి చెక్కులు అందజేసిన ఆర్జీ-2 జీఎం

సూర్య, సెంటినరీ కాలనీ



జీడీకే- 7 ఎల్ఈపి గనిలో ప్రమాదవశాత్తు మరణించిన హెడ్ ఓవర్ మెన్ తిట్ల సత్యనారాయణ కి సంబంధించిన చెక్కులను గురువారం వారి కుటుంబ సభ్యులకు ఏరియా జనరల్ మేనేజర్ బండి. వెంకటయ్య అందజేశారు. మ్యాచింగ్ గ్రాంట్ రూ.10 లక్షలు, ఉద్యోగుల కంట్రిబ్యూషన్ రూ.10,46, 892 లకు సంబంధించిన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టీ.యు.సి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్.ఓ.టు జిఎం ఎం రాముడు, అధికార ప్రతినిధి %డి% డీజీఎం పర్సనల్ ఎస్ అనిల్ కుమార్, డివైపిఎం శ్యాంప్రసాద్, నాయకులు ఎల్ ప్రకాష్, అన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# సిబిఐ ఈడీలను జేబు సంస్థగా మార్చుకున్న మోడీ.. కాంగ్రెస్ నాయకులు.

సూర్య, మెట్‌పల్లి:-



ప్రధాని మోడీ సిబిఐ,ఈడీలను తన జేబు సంస్థగా మార్చుకొని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ల పై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్ లు అన్నారు.నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడి వైఖరికి నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం పట్టణంలోని కొమిరెడ్డి నివాస పార్టీ కార్యాలయంలో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక బిజెపి ప్రభుత్వం కుట్ర కుతంత్రాలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకొని ప్రధాన ప్రతిపక్ష నేతల గొంతు నొక్కాలని ప్రయత్నించడం అప్రజాస్వామికమని, దీనిపై తాము న్యాయపోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వార్డ్ కౌన్సిలర్ యామ రాజయ్య, నాయకులు ఎండి రైసొద్దీన్,ఎస్సీ సెల్ టౌన్ మాజీ ప్రెసిడెంట్ బర్ల వంశీ, జయరాజ్, పొన్నల ఎల్లేష్, రాజు, రవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ..

సూర్య, మెట్‌పల్లి:-

ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ గురువారం పంపిణీ చేశారు.వివిధ చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు పలువురు దరఖాస్తులు చేసుకోగా మంజూరైన సుమారు రెండు లక్షల 19వేల రూపాయల చెక్కులను టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు పట్టణంలోని సుజిత్ రావు నివాసంలో చైర్మన్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,మొగిలి రాజేందర్,రాజు,బోడ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నర్సరీ పంచాయతీ రికార్డులను పరిశీలించిన, జిల్లా పంచాయతీ అధికారి మదన్మోహన్

సూర్య, కోరుట్ల రూరల్



జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్, మార్గదర్శకంలో,మోహన్ రావుపేట గ్రామంలో పారిశుద్ధ, నర్సరీ, డ్రైనేజీలు, కమ్యూనిటీ ప్లాంటేషన్,లను ఎంపీడీవో రామకృష్ణ, తో కలసి పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలోని, జిపి, పలు రికార్డులను పరిశీలించారు. వీరితోపాటు ఎంపీవో కృపాకర్, కార్యదర్శి సరిత, ఎపిఎ, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం రక్తదానం చేయాలి

### - యజ్ఞ ఎన్ లైట్ సొసైటీ వ్యవస్థాపకుడు, దేశ స్వేచ్ఛ పత్రిక సంపాదికుడు పల్లె శాంతిరాజ్

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పేద ప్రజల కోసం రక్తదానం చేయాలని యజ్ఞ ఎన్ లైట్ సొసైటీ వ్యవస్థాపకుడు, దేశ స్వేచ్ఛ పత్రిక సంపాదికుడు పల్లె శాంతిరాజ్ పిలుపు నిచ్చాడు. ఏసుక్రీస్తు ప్రభువు మృతిచెంది తిరిగి లేచిన గుడ్ ఫ్రైడే ఈస్టర్ సందర్భంగా మండలం లోని హనుమంతుని పేట గ్రామంలో పల్లె శాంతిరాజ్ తన ఇంటి ప్రాంగణంలో గురువారం రక్త శిబిరాన్ని నిర్వహించి, మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు వారి సమక్షంలో రక్తదానం శిబిరం నిర్వహించారు . రక్తహీనత సమస్యతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద



రోగులకు ఈ శిబిరంలోని రక్తం ఉపయోగపడు తుందని అన్నారు. సిలువలో తన చివరి రక్త ధార వరకు ప్రాణ త్యాగం చేసిన యేసుక్రీస్తు తమకు మార్గదర్శి అని పేర్కొన్నారు. ఈ శిబి రానికి గోదావరిఖని, రామగుండం, దులికట్ట, పెద్దపల్లి, కొత్తపల్లి నుండి వచ్చిన పాస్టర్స్ స్వచ్ఛందంగా వచ్చి, శాంతిరాజుతో కలిసి రక్తదానం చేశారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వారు రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రా లను అందచేశారు. సామాజిక కార్యకర్త పల్లె శాంతిరాజు దీనితో 23వ సారి రక్త దానం చేయడం గమనీయం. తాను రక్త దానం చేయడం కాకుండా ఇతరులు ఇచ్చేలా కృషి చేస్తున్నాడు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ గిద్యోన్, స్టీఫెన్, దేవా, సురేష్, నరేష్, ఎలీషా, ఆదిత్య, అబ్రహం, అభి, క్రాంతి కుమార్, పల్లె ఆనం దం, ఆరేపల్లి రఘు, వైద్య సిబ్బంది సురేష్, ప్రసాద్, హారిక పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

### - భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఏశమేణి గణేష్ - మహాసభల గోడప్రతి ఆవిష్కరణ

**సూర్య మెట్‌పల్లి**

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఏశమేనీ గణేష్ పిలుపునిచ్చారు. పట్టణంలో కార్మిక శాఖ కార్యాలయ ఆవరణ లో గురువారం ఏఐటీయూసీ అనుబంధం, తెలంగా ణ భవన నిర్మాణ కార్మికుల యూనియన్ ఆధ్వ ర్యంలో ఈ నెల 21,22 తేదీలలో రంగారెడ్డి జిల్లా, శంషాబాద్‌లో జరిగే రాష్ట్ర నాలుగవ మహాసభల గోడ ప్రతిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కార దిశగా రాష్ట్ర 4వ మహాసభలను నిర్వహించడం జరుగుతుందని,



రాష్ట్ర మహాసభలకు అధికసంఖ్యలో కార్మికులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్మికశాఖలో పెండింగ్‌లో ఉన్న ఫైల్స్ క్లియర్ చేయాలని, నూతన లేబర్ కార్డులు జారీ చేయా లని, పాత కార్డులు రెన్యువల్ చేయాలని, వివా హానికి 1 లక్ష రూపాయలు, ప్రసూతికి 50 వేలు, సహజమరణంకు 5 లక్షలు, ఆక్సిడెంట్ మరణా నికి 10 లక్షలు, 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సెస్ నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం మానుకోవాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మికులకు మాత్రమే ఉపయోగించాలని, సెస్ నిధులను సక్రమంగా వసూలు చేయాలని అన్నారు. 44 కార్మిక చట్టాల ను కాపాడాలని, కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన 4 కోడ్ లను రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రధానకార్యదర్శి రామిళ్ల రాంబాబు, ఏఐటీయూసీ ప్రధాన కార్య దర్శి ఎండి ఉస్మాన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు బిజనపెల్లి మనోహర్, మాతంగి శ్రావణ్, కాత వినయ్, చౌదరి శివకుమార్, జనగం రమేష్, మారంపెల్లి రాజశేఖర్, దేవేందర్ పాల్గొన్నారు.

# గులాబీ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

### - కెసిఆర్ సభకు భారీగా తరలిరావాలి - 27న గులాబీ జెండాలు రెపరెప్పలాడాలి
### - బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగన్న

**సూర్య,ముస్తాబాద్**

వరంగల్ నగరంలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని గురువారం ముస్తాబాద్ మండలంలోని మాజీ ఎంపీపీ జెనగామ శరత్ రావు స్వగృహంలో మండలం లోని అన్ని గ్రామలకు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో సన్నహాక సమావేశం ఏర్పాటు చేశారు. సన్నాహాక సమావేశానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య హాజర య్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ముస్తాబాద్ మండలం నుంచి గులాబీ శ్రేణులు



అంతా పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన పరంగా విఫలమైందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగంగా టీఆర్ఎస్, బీఆర్ఎస్‌గా ఆవిర్భవిం చిందన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో అనేక మార్పులు తీసుకు వచ్చిందని, రైతులకు, బడుగు, బలహీనవర్గాలకు, దళితులకు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టింద న్నారు. ప్రజలు మళ్లీ కెసిఆర్ వైపు చూస్తున్నా రని, కెసిఆర్ విలువ ఇప్పుడు తెలిసిందని అన్నారు. సభను పెద్ద ఎత్తున విజయవంతం చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కళ్లు తెరిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతిని ధులు, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, మాజీ తాజా ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లద్నాపూర్ పోచమ్మ బోనాల ఉత్సవాలకు తరలి వచ్చిన గ్రామస్థులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో మదన పోచమ్మ బోనాల ఊరేగింపు గురువారం జరిగింది. గ్రామంలో మూడు రోజులుగా జరుగుతున్న ఈ ఉత్సవాలకు అధిక సంఖ్యలో మహిళలు బోనాల డప్పు సప్పులతో ఊరేగింపుగా అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ లద్నాపూర్ గ్రామ అభివృద్ధి, గ్రామస్తులు సుఖ సంతోషాలతో ఉండాలని మదున పోచమ్మ తల్లిని కోరడం జరిగిందన్నారు. ప్రతి ఏటా ఇలానే జరుపుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డులుగా మహిళలకు అవకాశం

**సూర్య, సెంటినరీ కాలనీ**

భూపాలపల్లి ఏరియాలోని వివిధ డిపార్టుమెంట్ల యందు సెక్యూరిటి గార్డులుగా పని చేయుటకు ఆసక్తి గల మహిళా బదిలీ వర్కర్ / జనరల్ మజ్దూర్ ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని జిఎం అల్లి రాజేశ్వర్ రెడ్డి కోరారు. భూపాలపల్లి ఏరియాలో పని చేయుచున్న మహిళా బదిలీ వర్కర్/మహిళా జనరల్ మజ్దూర్ ఉద్యోగులను వివిధ సర్ఫేస్ డిపార్టుమెంట్లలో మహిళా సెక్యూరిటి గార్డులుగా నియమించేందుకు కంపెనీ నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. కావున ఆసక్తి గల మహిళా బదిలీ వర్కర్ / జనరల్ మజ్దూర్ ఉద్యోగులు తమ అప్లికేషన్లను సంబంధిత హెచ్ ఓ డీ ద్వారా ఏరియా పర్సనల్ మేనేజరు కార్యాలయం నందు ఈ నెల 25వ తేది లోగా అందజేయగలరు.

## వేసవిలో ఉపాధి కూలీలు జాగ్రత్తగా ఉండండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



వేసవి కాలం తీవ్రత పెరుగు తున్న దృష్ట్యా ఉపాధి హామీ పనులు చేసే కూలీలు జాగ్రత్తగా ఉండాలని ఆయు ష్మాన్ ఆరోగ్య మందిర ఎం.ఎల్.హెచ్.పి కర్రావుల నవ్య అన్నారు. వేసవిలో వడదెబ్బ నివారణ గురించి రత్నాపూర్ గ్రామపంచా యతీ పరిధి రామగిరి ఖిల్లా ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి హామీ పని వద్ద ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించడం జరి గింది. ఉదయం పూట ఉపాధి పనులకు వెళ్లి త్వరగా పనులు పూర్తి చేసుకుని, తీవ్ర ఎండ వేడమే పెరగకముందే ఇంటికి చేరుకోవాలని ఆమె సూచించారు. ఎక్కువ శాతం నీటిని తీసుకోవాలని, ఓ హెచ్ ఆర్ ఎస్ పౌడర్‌ను నీటిలో కలుపుకొని తాగాలని ఆమె సూచించారు. ఎండ వేడిమి ఎక్కువగా ఉన్న దృష్ట్యా తలకు రుమాలు లాంటివి కట్టుకోవాలని సూచిం చారు. వేడిగాలులు ప్రభావం సంబంధిత ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. వడదెబ్బ లక్షణాలు, జాగ్రత్తల గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం మన్నాల రాణి, ఆశా వర్కర్లు అంగూరి విజయ లక్ష్మి, మేడ స్వరూప, గడ్డం సునీత, పంజా శాంత తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో అగ్నిమాపక శాఖ వారోత్సవాలు

**సూర్య మంథని**



అగ్ని మాపక శాఖ వారోత్సవాల సంద ర్భంగా గురువారం మంథని పట్టణంలోని మాత శిశు ఆసుపత్రి, ప్రభుత్వ ఆసుపత్రి, రేనే ఆసుపత్రిలో సిబ్బంది కి, పేషెంట్లకు మంథని అగ్నిమాపక శాఖ అధికారి శివశంకర వరప్రసాద్ అగ్ని ప్రమాదాలు జరిగినపుడు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహనా కల్పించారు. ఇందులో భాగంగా ఆసుపత్రిలలో అగ్ని మాపక నివారణ కరపత్రాలు పంచుతూ అగ్ని ప్రమాదాలు జరిగి నపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యాలపై తగు సూచనలు ఇచ్చారు. మంటలు ఎగిసిపడుతున్న సమయంలో ఏలా అదుపుచేయాలో ప్రమాదల బారిన పడకుండా తమను ఏలా రక్షించు కోవాలి, అనే అంశా లపై పలు సూచనలు చేసారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రమా దాలు జరిగిన వెంటనే అగ్ని మాపక కార్యాలయానికి 8712699204కి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మన్ దేవేందర్, ఫైర్ మన్ నరేందర్, ప్రశాంత్, డ్రైవర్ ఆపరేటర్ రమేష్, నాగరాజు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయానికి రోడ్డు నిర్మాణం

### - ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తాజా మాజీ ఎంపీపీ ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండ లం సెంటినరీ కాలనీ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయానికి నూతనంగా రోడ్డు నిర్మాణం వికీ సహకరించిన తాజా మాజీ రామగిరి ఎంపీపీ దేవక్క కొమరయ్య లకు ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానం చేశారు. 110 మీటర్ల రోడ్డు ఆరు లక్షల ఎంపీ నిధులతో తోడు నిర్మాణానికి సహకరించినందుకుగాను ఎంపీపీ దంపతులకు అలయ కమిటీ సన్మానం చేయడం జరిగింది. ఈ రోజు సంకష్టహర చతుర్థి పూరస్కరించుకోని వారిని ఆలయానికి ఆహ్వా నించి న్నట్లు ఆలయం నిర్వాహకులు తెలిపారు. ఆయన చెందిన సేవకు తాజా మాజీ ఎంపీపీ దేవక్క కొమరయ్య దంపతులను అహ్వానించి సన్మా నించి న్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రామ శర్మ, ఆలయం కమిటీ, నిర్వాహకులు ఆధ్వర్యంలో జరిగింది.

## ఎలిగేడు మండల డి టి ఎఫ్ కార్యవర్గం

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండల శాఖ డి టి ఎఫ్ కార్య వర్గంను జిల్లా డి టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి అప్పిడి సంతోష్ రెడ్డి తెలిపారు. అధ్యక్షుడిగా పులి వెంకటేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నాగునూరి రాజేష్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఎ. రాములు,జి.శ్రీవాణి, వెంకటేశ్వర్లు,కార్యదర్శులుగా బి.శ్రీధర్,డి.రామ్మో హన్, ఎ.వెంకటేశ్వర్లులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఐదు డి ఎ లను వెంటనే విడుదల చేయాలని, పిఆర్‌సిని అమలు చేసి విద్యారంగం పట్ల ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని వారు డిమాండ్ చేశారు.

# సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

## - గుర్తింపు సంఘం ప్రతినిధులతో స్ట్రక్చర్ సమావేశం - జీఎంలు నరేంద్ర, కొలిపాక

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తామని ఆర్జీ-3 జీఎం నరేంద్ర.సుధాకర్ రావు, ఏపీ ఏ జీఎం కొలిపాక నాగేశ్వర్ రావు హామీ ఇచ్చారు.రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ (ఏఐటీయూసీ) యూనియన్ ప్రతినిధులతో గురువారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి స్ట్రక్చర్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా ఓసిపి-2 ఇ.పి.ఆపరేటర్స్ ఉద్యోగులకు విశ్రాంతి గది నిర్మించడం, ఓసిపి-2 నందు నూతన మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంకు నిర్మించడం, ఓసిపి-1, ఓసి పి-2 ఉపరితల గనులలో భారీ యంత్రాల ఎ.సి.లు మరమ్మతు చేయించడం, ఎస్.ఎం.ఎస్. ప్లాంట్ నుండి ఓసిపి-1 లారీ చెక్ పోస్ట్ వరకు గల రోడ్డు వెడల్పు చేయడం, ఓసిపి-1 లోని ఫేస్-2 కార్యాలయాన్ని వాడుకలోకి తీసుకురావడం, అడ్రియాల లాంగ్ వాల్ గని నందు విధులు నిర్వహిస్తూ అండర్ గ్రౌండ్ అన్ ఫిట్ అయినా ఉద్యోగులకు సర్ఫేస్ కి ట్రాన్స్ఫర్ చేయడం, ఉపరితల గనులలో చలువ పందిళ్ళు వేయడం, అడ్రియాల లాంగ్ వాల్ గని 3(ఎ) సీమ్ కు వెళ్లే లైట్ వెహికిల్ వాహనాలకు దారిని ఏర్పాటు చేయడం, సెక్యూరిటీ గార్డులు విధులు నిర్వహించే పోస్టులకు షెల్టర్ ఏర్పాటు చేయడం, బెల్ట్ సైడ్ పని స్థలాలలో లైటింగ్ ఏర్పాటు చేయడం, సెంటినరీ కాలనీ ఉద్యోగుల నివాస గృహాలకు రోజూ నీటి సరఫరా చేయడం, రాంనగర్ వైపు రుద్రమదేవి క్రీడా ప్రాంగణానకు నిర్మించిన ప్రహరీ గోడ వెంబడి డ్రైనేజీ కాలువ నిర్మించడం లాంటి పదకొండు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం.లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదే విధంగా కార్పొరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జూపాక రాంచందర్, దుగ్యాల.తిరుపతి రావు, ఎస్.విజయ్ రాఘవ, ఇంచార్జ్ ఎస్టేటుజిఎం బి.వి. సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జంగేటి.రాజశేఖర్, ప్రవీణ్ వి.ఫెటింగ్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, కాశీ విశ్వేశ్వర రావు, బి.సుదర్శనం, బి.రాజేంద్ర కుమార్, కె.వి.రామారావు, ఉదయభాస్కర్, అధికారులు మతీన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో వరంగల్ ఎల్కతుర్తి సభను విజయవంతం చేయాలి

**- బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జీ చెల్మెడ**

**సూర్య, వేములవాడ**



ఈ నెల ఏప్రిల్ 27న తలపెట్టిన ఛలో వరంగల్ ఎల్కతుర్తి సభను విజయవంతం చేయాలని వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. గురువారం పోస్టర్ ను ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాల కావస్తున్న సందర్భంగా పార్టీ రజతోత్సవ వేడుకలను ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన వరంగల్ ఎల్కతుర్తి ఎక్స్ రోడ్డు వద్ద జరుగుతున్నందున బహిరంగ సభకు నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు, ప్రతి ఒక్కరు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి క్రాంతికుమార్, మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, మ్యాకల ఎల్లయ్య, మల్యాల దేవయ్య,మాజీ కౌన్సిలర్లు విజయ్, మారం కుమార్, నరాల శేఖర్, సిరిగిరి చందు, నాయకులు రామతీర్థపు రాజు, నీలం శేఖర్, కొండ కనకయ్య, శ్రీకాంత్ గౌడ్, మ్యాకల రవి, మంతెన సంతోష్, ఈర్లపల్లి రాజు, గోపు పరశురాములు, కృపాల్, ఇస్మాయిల్, కమలాకర్ రెడ్డి, పోతు అనిల్, పర్వేజ్, పట్టణ వార్డు ఇన్చార్జిలు, నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

**- జిందం చక్రపాణి**

**సూర్య, సిరిసిల్ల టౌన్**



ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభను విజయవంతం చేయాలని సిరిసిల్ల పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జిందం చక్రపాణి పిలుపునిచ్చారు.సిరిసిల్ల తెలంగాణ భవనంలో సిరిసిల్ల పట్టణ బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం లో పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఈనెల 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. తదనంతరం రజతోత్సవ వేడుకలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి ఆవిర్భవించి 24 సంవత్సరాలు పూర్తిచేసుకుని 25వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా వరంగల్ లో ఈనెల 27న జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ సభలో పార్టీ అధినేత కేసిఆర్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నారని అన్నారు.గత 10 సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ జిందం కళ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు ప్రవీణ్,పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన రవి,పట్టణ మహిళా అధ్యక్షురాలు బత్తుల వనజ,సబ్బని హరీష్, అన్నారం శ్రీనివాస్,ఆకుల కృష్ణ,చేరాల స్వాతి, లక్ష్మీ,సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా లోని ఓసిపి-3 లో జనరల్ మజ్దూర్‌గా పనిచేస్తున్న బూర్ల సంజీవ్ లావణ్య కుమారుడు ప్రణద్ కేయాన్ష్ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులను సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ వీరికి నివసించడానికి సొంత ఇల్లు కూడా లేదు.ఒక పాఠశాలలో వంట చేసేవారికి సహాయకులుగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తుంది.వీరి కుటుంబ పరిస్థితిని యువబలగం ప్రతినిధులు మేకల మారుతి యాదవ్,బుడిగే క్రాంతి లకు వివరించగా తన మిత్రుల ద్వారా సహాయం చేసినందుకు ధన్యవాదములు. దాత మిత్రుడు బయాగాని శివతేజ మాట్లాడుతూ సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు చాలా అభినందనీయం, దాత బూర్ల లావణ్య సంజీవ్ గార్లకు అలాగే పేదవారి కోసం కృషి చేస్తున్న సింగరేణి యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు మేకల మారుతి యాదవ్, బుడిగే క్రాంతి,గొట్టెముక్కుల మల్లేష్ గౌడ్, బొల్లాపల్లి రజిత తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని సిద్దిపల్లె, పెంచికల్ పేట్, నాగారం, రొంపకుంట, గొల్లపల్లి, గుండారం గ్రామాల్లో పి. ఏ. సీ. ఎస్ ఆధ్వర్యంలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పి. ఏ. సీ. ఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని కోరారు. తక్కువ ధరకు దళారులకు ధాన్యం అమ్ముకుని నష్టపోవద్దని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ చిందం తిరుపతి, డైరెక్టర్లు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## కృష్ణవేణి విద్యా సంస్థల్లో ఏఐ ఆధారిత విద్యా బోధన

**- విద్యాసంస్థల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**

**సూర్య-గోదావరిఖని**



పట్టణంలోని కృష్ణవేణి విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు చిన్నప్పటి నుంచే డిజిటల్ నైపుణ్యాలను పెంచేందుకు కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్)ను రాబోయే విద్యా సంవత్సరం నుండి పరిచయం చేయనున్నట్లు ఆ విద్య సంస్థల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం కృష్ణవేణి విద్యాసంస్థలకు చెందిన పాఠశాలలో కృత్రిమ మేధ పై అవగాహన సదస్సు జరిగింది. ఈడోస్ ఎగ్జిక్యూటివ్ రమేష్ తో పాటు మంజుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు డిజిటల్ బోధన అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) పాఠాలను అందించే ఆలోచనలో ఉన్నట్లు వివరించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మొదటిసారిగా కృష్ణవేణి విద్యాసంస్థలో కృత్రిమ మేధ ను ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ఈ టెక్నాలజీ ద్వారా పిల్లలకు చాలా సులువుగా పాఠాలు అర్థమయ్యే అవకాశం ఉంటుందని, తమ విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో కృష్ణవేణి విద్యాసంస్థలకు చెందిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, రామకృష్ణ, సత్యనారాయణ, శైలజ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడితే చర్యలు తప్పవు

**- మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్**

**సూర్య, కోరుట్ల టౌన్**



మున్సిపల్ ప్రత్యేక అధికారి, అదనపు కలెక్టర్ జగిత్యాల బిఎస్ లత, మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ ఆదేశాల మేరకు పట్టణంలోని టిఫిన్ సెంటర్ లు, హోటళ్లను మున్సిపల్ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. బట్ట సంచులు మాత్రమే వాడాలని సింగల్ యూస్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతోపాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని, వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి హానికర చెత్తగా వేరుచేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని, లేనిచో ఎస్ డబ్ల్యుఎం-2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడును అని అన్నారు. వారి వద్ద సింగల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం పరుచుకొని సుమారుగా 12 వేల రూపాయల జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, జగదీష్, మున్సిపల్ సిబ్బంది, జవాన్లు పాల్గొన్నారు.



## భూసేకరణ సర్వేకు వెళ్లిన సింగరేణి అధికారిపై దాడి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియా పరిధిలోని ఓసీపీ-2 ఉపరితల గని విస్తరణలో భాగంగా 88 ఎకరాల భూమిని సేకరించడం కోసం గురువారం బుధవారం పేటలో నిర్వహిస్తున్న భూ సర్వేను రైతులు కాని వ్యక్తులు అడ్డుకొని సర్వే పరికరాలు ధ్వంసం చేశారు. ఆ సమయంలో అడ్డుగా వెళ్లిన సింగరేణి అడిషనల్ మేనేజర్ కోల శ్రీనివాస్ పై పలువురు వ్యక్తులు దాడి చేయడం జరిగింది. ఈ దాడిలో గాయపడి కోల శ్రీనివాసును సెంటినరీ కాలనీ డిస్పెన్సరీకి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతున్న కోల శ్రీనివాస్‌ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు పరామర్శించారు. మెరుగైన చికిత్స కోసం అవసరమైన వైద్య పరీక్షలను నిర్వహించి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు. మెరుగైన వైద్య చికిత్స కోసం వారిని గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రికి పంపించడం జరిగిందని వైద్యులు తెలిపారు. దాడి చేసిన నిందితులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఓసీపీ-2 ప్రాజెక్టు ఆఫీసర్ చిట్ల. వెంకటరమణ, మేనేజర్ కె.వి.రామా రావు, ఎస్టేట్ ఆఫీసర్ కనవేన ఐలయ్య, అధికార ప్రతినిధి బి సుదర్శనం, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ శబురుద్దీన్ అబ్దుల్లు ఆయనను పరామర్శించారు.ఏరియా అధికారులు, కార్మిక సంఘాల నాయకులు ఈ సంఘటనను ఖండించారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణ 2 ,3, 4, 16వ వార్డులలో ఆయా వార్డు ఇన్చార్జ్ ల ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కార్యకర్తలతో మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై భారతీయులమైన మేము మా రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని మాకు సర్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్థుల్లోనూ అవకాశాల్లోనూ సమానత్వాన్ని కల్పించడానికి కుల మత ప్రాంత వర్ణ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగం కల్పించిందని ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ సమాజంలో అశాంతిని నెలకొల్పుతు విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయి




ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనుషులంతా ఒక్కటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ మన గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. అలాగే రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు .రాజ్యాంగ పరిరక్షణ కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన వార్డు వార్డులలో ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని స్థానిక సంస్థల్లోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి వార్డులో ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పన్నాల అంజిరెడ్డి , నయీమ్ ,సోగ్రాభి వార్డ్ ఇంచార్జిలు బలిజ రాజారెడ్డి, పసుల క్రిష్ణ ప్రసాద్ ,తెడ్డు విజయ్ ,మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ముజబిత్ వసిద్, అన్నం అనిల్, ఎంబేరి నాగభూషణం, ఆడెపు మధు, జిందమ్ లక్ష్మీనారాయణ ,బద్ది మురళి, పేట భాస్కర్ నాజుముద్దీన్ ,ఎంబేరి సత్యనారాయణ ,చిటిమెల్లి రంజిత్ గుప్తా, చిట్యాల లక్ష్మీనారాయణ, మ్యాదరి లక్ష్మణ్ , కట్కమ్ దివాకర్, షహీద్ మొహ్మద్ షేక్ ,చిట్యాల అశోక్, సయ్యద్ అజర్, యూట్యూబ్ రాజు ,కండ్లె నరేష్ , కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### - జై బాపు జై భీమ్ పాదయాత్రలో జువాడి

**సూర్య కోరుట్ల రూరల్**




మండలం మోహన్ రావు పెట గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ కార్యక్రమం లో భాగంగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆదేశాల తో పాదయాత్ర నిర్వహించిన టీపీసీసీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలని,అంబేద్కర్ ఆశయాలను, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని కోరారు, ఈకార్యక్రమంలో కోరుట్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పెరుమాండ్ల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, కిసాన్ సెల్ అధ్యక్షులు బొల్లె నర్సయ్య, సరికేల్ల నరేష్, కిషన్ రావు, జాగర్ల మహేష్, సంద మహేష్, జాగర్ల రెడ్డి, శనిగరపు రాజయ్య, ఆది ఎర్రమల్లయ్య,లింగంపల్లి నరేష్, జాగర్ల నరేష్, శనిగరపు రాజేష్, నల్ల శ్రవణ్, జనార్ధన్,పల్లపు అశోక్, తొట్ల మహేష్, అదీబ్,గిరి, మల్లేష్, ఆకాష్, రాజేందర్, శేఖర్, మరియు గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరంగల్ సభను విజయవంతం చేయాలి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల కొత్తపేట, ఒడ్డెలింగాపూర్ (శివాజీ నగర్) గ్రామాల బి.ఆర్. యస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్వంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.దీనికీ ముఖ్య అతిథిలుగా పార్టీ మండల అధ్యక్షులు బర్కం మల్లేశ్,మండల,పట్టణ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 27 న వరంగల్ లో కె.సి.ఆర్ తలపెట్టిన రజతోత్సవ సభకు కార్యకర్తలు,నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మందుల శ్రీను వాస్,ఒడ్డెరకాలనీ గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం నర్సయ్య,మాజీ మార్కెట్ కమిటీ డైకర్టర్ మాద రమేష్,నాయకులు చింతలపెల్లి శ్రీనివాస్ రెడ్డి, సర్ఫోద్దిన్,మహేష్,సురేష్ ,నడ్పి నర్సయ్య, శంకర్, వెంకటేష్,ఆయా గ్రామాల బి.ఆర్.యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**సూర్య,రాయికల్**



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని రాయికల్, ఉప్పుమడుగు సింగిల్ విండో చైర్మన్లు ఏనుగు మల్లారెడ్డి,దీటి రాజరెడ్డి అన్నారు. రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ రాయికల్ పరిధి లోని శివాజీ నగర్ లో,ఉప్పుమడుగు సహకార సంఘం ఆధ్వర్యంలో ఆలూరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తీసుకురావాలన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా గన్నీ బ్యాగుల కొరత లేకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం అధికారి మనోజ్,కార్యనిర్వాహణాధికారి తిరుపతి,కటుకం జగదీశ్,ఆడిట్ ఆఫీసర్ సత్యనారాయన,అడాప్షన్ ఆఫీసర్ సాయికుమార్, సంఘ ఉపాధ్యక్షులు బేతి మోహన్ రెడ్డి,స్వామిరెడ్డి,సంఘ డైరెక్టర్లు కుర్మ రాము,కోల్ల నారాయణ,బోడ భూమరాజం,సెంటర్ ఇంచార్జి శంకర్, సంఘ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆద్వర్యంలో స్వచ్ఛ పరిశుభ్రత కార్యక్రమం

**సూర్య ఎండపల్లి**



బిజెపి పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఎండపల్లిఅధ్యక్షులు రావు హన్మంత రావు ఆధ్వర్యంలో ఎండపల్లి మండలంలోని అంబారి పేట ఆరోగ్య ఉప కేంద్రం లో స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమంలో బాగంగా ఆరోగ్య ఉప కేంద్రం పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం డాక్టర్ వేసవిలో పాటించవలిసిన ఆరోగ్య సూత్రాల గురించి నాయకులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల మండల ఉపాధ్యక్షులు అల్లంల సంజీవ్ , గోపనవేని గంగాచలం,బిజెవైమ్ మండల అధ్యక్షులు జక్కుల సాగర్, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు ముచ్చర్ల రాజు,మండల కార్యదర్శి మామిడిపెల్లి రమేష్,నాయకులు ఎలేటి భాస్కర్ రెడ్డి కార్యకర్తలు కొడిపుంజుల రమేష్ , రాజరపు అంజి పాల్గొన్నారు.

## బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలి

### - భారత్ సురక్ష సమితి నాయకుల డిమాండ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలని భారత్ సురక్ష సమితి నాయకులు డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో గురువారం వారు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ అట్టుడుతోంది. అనేక జిల్లాలలో వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ఒక సామాజిక వర్గం వారు ఆందోళనలు నిర్వహిస్తున్నారు అన్నారు. ఇక కేంద్ర బలగాలను అక్కడ పెట్టాలని సూచనలు వచ్చిన నేపథ్యంలో కేంద్రం బీఎస్ఎఫ్ జవాన్లను పంపించింది అని తెలిపారు. అయినా కూడా బెంగాల్ లో మంటలు ఆరడం లేదు. ముర్షిదాబాద్ లో అల్లరులు తీవ్ర స్థాయిలో జరుగుతున్నాయి అన్నారు. అక్కడ ఒక వర్గం వారు హిందువుల ఇళ్ళ మీదకు దాడులు చేసి మరీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అక్కడ ఉన్న హిందువులు తమ ఇళ్లను వదిలేసి పారిపోయే పరిస్థితి కనిపిస్తోంది అని అన్నారు. బంగ్లా దేశ్ నుంచి గత కొన్ని ఏళ్ళుగా అక్రమంగా వచ్చిన తీవ్ర వాదులు వారి ముఠాలతో ఈ ప్రాంతాలలో ఎప్పుడూ ఘర్షణలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ఇపుడు వక్ఫ్ చట్టం రూపంలో వీరంతా కలిసి స్థానిక వర్గాలతో మమేకం అయి ఏకంగా తీవ్ర ఘర్షణలే సృష్టిస్తున్నారు అని అన్నారు. అయితే కేంద్రం బంగ్లాదేశ్ లో జరుగుతున్న అరాచకాన్ని పూర్తిగా గమనిస్తోంది అని అన్నారు. హిందువులపై జరుగుతున్న అణచివేతను అరికట్టాలంటే వెంటనే పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి అక్కడ రాష్ట్రపతి పాలన విధించాలి భారత్ సురక్ష సమితి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, పుప్పాల సత్యనారాయణ , చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, వేముల పోచమల్లు, నరేందులా శ్రీనివాస్, ఎడమల వెంకట్ రెడ్డి, భోగ ధేవన్న, బషెట్టి దుబ్బరజం, గడసూ భూమయ్య, బండారి మల్లికార్జున్, బొందుకూరి శ్రీనివాస్, కొత్తకొండ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కంకికి నిప్పంటించిన దుండగులు

**సూర్య,రాయికల్**



మండలంలోని వస్తాపూర్ గ్రామానికి చెందిన గడ్డం దీపక్ రెడ్డి రైతుకు సంబంధించిన మొక్కజొన్న కంకికి దుండగులు నిప్పంటించారని బాధిత రైతు తెలిపారు. సుమారుగా రెండు లక్షల నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు పనులపై ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సమీక్ష

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయం లో జగిత్యాల నియోజకవర్గ పంచాయతీ రాజ్,వెటర్నరీ,హెల్త్ అధికారులతో జగిత్యాల పురపాలిక సంఘ కార్యాలయం లో అధికారులతో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పనులపై సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో మంజూరైన పల్లెదావకాన బస్తీ దావకానాల పూర్తి అయిన, కావల్సిన పనుల పురోగతిపై చర్చించడం జరిగింది. జగిత్యాల నియోజకవర్గానికి మంజూరైన అంగన్వాడి కేంద్రాల నిర్మాణ పనుల విషయంలో అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.జగిత్యాల నియోజకవర్గం లోని రాయికల్, జగిత్యాల, వెల్దుర్తి , తుంగూర్ ,రెచపల్లి గ్రామాల్లో పశు దవాఖానలు నూతన, అదనపు పనుల విషయం లో చర్చించడం జరిగింది.జగిత్యాల పట్టణ టి ఆర్ నగర్ లో 3 కోట్ల తో నిర్మిస్తున్న బాలసదన్ నిర్మాణ పనులను, అదనంగా ఉన్న 75లక్షల నిధులు పనుల సద్వినియోగం పై చర్చించడం జరిగింది .జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయిన CRR నిధులు 30కోట్ల టెండర్ ప్రక్రియ,పనుల త్వరిత గతిన పూర్తి చేయడం పై చర్చించారు. జగిత్యాల మున్సిపల్ లో 5కోట్ల నిధులు ఉండగా పనుల కేటాయింపు పై ,పట్టణంలో పారిశుధ్యం,త్రాగు నీరు డంపింగ్ యార్డు విషయం లో చర్చించడం జరిగింది.డంపింగ్ యార్డు నిర్వహణ,తడి పొడి చెత్త నిర్వహణ పై ప్రజలలో చైతన్య పరచడం,అమలు చేసే అవకాశం గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో DMHO ప్రమోద్, ఈఈ లక్ష్మణ్ రావు, జిల్లా సంక్షేమ అధికారి డా.నరేష్,కమిషనర్ స్పందన,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వారి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని గుల్లకోట రాజారాం పల్లి గ్రామాలలో గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో సి ఈ ఆర్ పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ. రైతు తమ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని. అలాగే ప్రతి ఒక్క రైతుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, డైరెక్టర్ పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, రత్నాకర్, తాటిపర్తి శైలేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ఎండపల్లి వెలుగటూర్ ఎమ్మార్వోలు అనిల్ కుమార్, ఏటీఎం చంద్రకళ, తిరుపతి, సతీష్, గంగారాం, సీసీలు, వివో లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.